# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 05, ఫిబ్రవరి 2023 16 పేజీలు






## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని

2లో...

## తప్పని.. ఫ్రీజింగ్




### నిధులున్నా నిష్ప్రయోజనమే..

**నిధుల విత్‌డ్రాకు తప్పని ఇబ్బందులు**

**లబోదిబో మంటున్న సర్పంచ్‌లు**

గుండాల, ప్రభాతవార్త : అప్పులు చేసి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన సర్పంచ్‌లకు ఫ్రీజింగ్ సమస్య వెంటాడుతూనే ఉంది. నిధులున్నా నిష్ప్రయోజనంగా మారాయి. ప్రభుత్వం పల్లె సీమలను మరింత బలోపేతం చేసేందుకు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం గత కొంతకాలంగా ప్రభుత్వం నిధులు దండిగా విడుదల చేస్తుంది. కాగా గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు డ్రా చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లకు ఫ్రీజింగ్ చేసింది. ఫలితంగా అభివృద్ధి పనులకు సంబందించిన చెక్కులు విత్‌డ్రా చేసుకోకుండా పోవడంతో అప్పు.. సప్పు చేసి అభివృద్ధి పనులు చేసిన సర్పంచ్‌లు నెత్తీ.. నోరు బాదుకుంటున్నారు.





## బీజేపీ వ్యతిరేక శక్తులతో కూటమి

**నిరుపేదలకు ప్రయోజనం చేకూర్చని కేంద్ర బడ్జెట్**

**కార్పోరేట్ రంగానికి సంపద అప్పగింత**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని**

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా బిజెపి వ్యతిరేక శక్తులతో కూటమి ఏర్పాటు చేస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. ఆయన శనివారం నేరేడుచర్లలోని అరిబండి భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రాంత ప్రజలకు, నిరుపేదలకు ప్రయోజనం చేకూర్చలేదని విమర్శించారు. ఈ సంవత్సరం ఎన్నికల సంవత్సరం కాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రజలకు అదనపు సౌకర్యాలు కల్పించే విధంగా ఉంటుందని ప్రజలు ఆశించారని, కానీ ఆశించిన విధంగాబడ్జెట్ లేదని పేర్కొన్నారు. ఆదాయపు పన్ను రూ.5 లక్షల నుండి రూ.7 లక్షలకు పెంపు మినహా పేద, మధ్య తరగతి ప్రజలకు ఏ విధమైన ఉపయోగంలేదన్నారు. వ్యవసాయరంగాన్ని

2 లో..




## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

గుండాల, ప్రభాతవార్త :

ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో విద్యార్థులు పయనించాలని, మారుతున్న కాలాను గుణంగా చదువుతో పాటుగా అన్ని విషయాలపై అవగాహన కలిగి భవిష్యత్తు తరాలకు సందేశాత్మకంగా నిలిచి పురుషులతో పాటుగా మహిళలు సమానంగా రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏర్పాటు చేసిన బాలికల అవగాహనా సదస్సులో భాగంగా శనివారం 9వ రోజు కార్యక్రమ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.. జిల్లాలో అడ్డగూడూరు, మోత్కూరు మండలాలతో పాటుగా గుండాల మండల కేంద్రానికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మారుతున్న కాలక్రమేణా ఇతరులపై ఆధారపడకుండా తమకు తామే రక్షించుకునే ఆయుధాలుగా తయారవ్వాలని అన్నారు. కార్యక్రమ నిర్వహణలో భాగంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు చూసి విద్యార్థినిలను ఉపాధ్యాయులను

2వ పేజీలో...

## బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

**ఆపరేషన్ స్మైల్ ద్వారా 82 మంది బాలలకు విముక్తి**



నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నిరాదరణకు గురైన, తప్పి పోయినే, వెట్టిచాకిరీకి గురవుతున్న బాల బాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు తెలిపారు. జనవరి 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా

2లో...



2లో...

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటివెలుగు 2వ విడత కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉచిత కంటి వైద్య పరీక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి అన్నమల్ల కొండల్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని పలు అసుపత్రులు తనిఖీలు చేసి వసతులు, సౌకర్యాలు పరిశీలించారు. సదుపాయాలు సరిగా లేని అసుపత్రులకు నోటీసులు ఇచ్చారు. అనంతరం ఏరా ్పటు చేసిన సమావేశంలో

# తప్పని ఫ్రీజింగ్

(మొదటి పేజీ తరువాయి..)

ఇదిలా ఉండగా గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నిధులలో జమ చేసిన ఇంటి పన్ను, వాటర్ ట్యాక్స్ వన్నుల పేరిట వసూలు చేసిన డబ్బులను జమ చేసి తిరిగి విత్‌డ్రా చేసుకోవడానికి మాత్రమే అనుమతించారు. ఇవి కూడా సిబ్బంది వేతనాలకు సైతం సరిపోని దుస్థితి నెలకొనడంతో సర్పంచ్‌లు అప్పు .. సప్పు చేసి ఇబ్బందికి వేతనాలు చెల్లించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటీవల ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్ల క్రింద నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎస్ఎఫ్‌సీ, జనరల్ ఫండ్ కింద జనరేట్ చేసిన చెక్కులను దారి మళ్లించి నిధులు విత్‌డ్రా చేయించారు. ప్రతి నెల గ్రామపంచాయతీలో విద్యుత్‌ను వినియోగించుకున్నందుకు వచ్చే వేలాది రూపాయల బిల్లులను సైతం 15వ ఆర్థిక సంఘం గ్రాండ్ నుండి ప్రభుత్వం నిధులు దారి మళ్లించడంతో 15వ ఆర్థిక సంఘం ఖజానా పూర్తిగా ఖాళీ అయ్యింది. గత కొన్ని రోజులుగా కొన్ని గ్రామపంచాయతీల్లో ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాండ్‌లలో నిధులు నిల్వ ఉన్నట్లు ఆన్‌లైన్‌లో గణంకాలు కనపడుతున్నా ప్రభుత్వం ఫ్రీజింగ్ చేయడంతో నిధులుండి విత్‌డ్రా చేసుకోలేని పరిస్థితి దాపురించడంతో సర్పంచ్‌లు ఉక్కిరి బిక్కిరికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా కేవలం జనరల్ ఫండ్ యొక్క నిధులను మాత్రమే వినియోగించుకునే అవకాశం మాత్రమే ఉండడంతో సిబ్బంది జీతాలు చెల్లించలేక ఒకవైపు .. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక మరోవైపు సర్పంచ్‌లు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీకు గల ఎస్ఎఫ్‌సీ, 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌లపై చేసిన నిధులు విత్‌డ్రా చేసుకునేలా ఫ్రీజింగ్ ఎత్తివేసి గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ట్రెజరీ కార్యాలయాలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రభుత్వం నుండి నెలవారీగా గతంలో ఎలా అయితే విడుదల చేసిందో అదేతరహాలో ప్రభుత్వం నిధులను విడుదల చేసి గ్రామాల అభివృద్ధి చేయూతనివ్వాలని, పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు.

# బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ స్మైల్-9 కార్యక్రమం ద్వారా 82 మంది బాలలను గుర్తించి నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా బాలల స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించినా, వెట్టిచాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జి, మినరల్ వాటర్ సప్లయ్, దుకాణాలు, దాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంబంధిత యాజమాన్యాలపై కేసులు నమోదు తప్పవని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్‌లు పనిచేయడం జరిగిందని, లేబర్, చైల్డ్ కేర్, రెవిన్యూ, హెల్త్, ఐసిడిఎస్, శిశు సంక్షేమ అధికారులు సమన్వయంగా కలిసి పనిచేయాలన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్నా, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్నా పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ భరోసా సెంటర్, షీ టీమ్స్. డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు, తల్లిదండ్రులకు, ఇండస్ట్రియల్ యాజమాన్యాలకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు.



# బిజెపి వ్యతిరేక శక్తులతో కూటమి

(మొదటి పేజీ తరువాయి..)

విస్మరించారన్నారు. ఎరువుల సబ్సిడీని తగ్గించి ఉపాధి హామీ పథకానికి కోతలు పెంచారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వఆస్తులను కార్పోరేట్ రంగాల వా రికి అప్పగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఉంటున్న గౌతమ్ అదాని, ముఖేష్ అంబానీలకు ప్రభుత్వ సంపదను దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. ఆదాని కుంభకోణం దేశాన్ని కుదిపివేసిందని షేర్‌మార్కెట్ పతనంతో జీవిత బీమాసంస్థ రూ.80,000ల కోట్ల పెట్టుబడులు ఉండగా మూడురోజులలోనే రూ.18వేల కోట్లు జీవిత బీమా సంస్థకు నష్టం చేకూరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెలలో 12లక్షల ఎకరాల పోడు భూ ములకు పట్టాలిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసిందని కానీ 8లక్షల ఎకరాలకు పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిసిం దని తెలిపారు. ఈనెల 10 నుండి 17 వరకు ఈ పట్టాల పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సత్యవతి రాఠోడ్ తెలిపారు. ఖాళీ స్థలం ఉన్న వారికి గృహ నిర్మాణాలకు రూ.3 లక్షలను రూ.5లక్షలకు పెంచాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధరణిలో 9లక్షల ఎకరాల భూముల రికార్డులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని కోరారు. బిఆర్ఎస్‌తో పొత్తు ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై ఉద్యమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ధీరావత్ రవినాయక్, పారేపల్లి శేఖర్‌రావు, నెమ్మాని వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు, ఎం.సైదులు, కె.యాదగిరిరావు, కోట గోపి, నాగారపు పాండు, జిల్లా కమిటి సభ్యులు అనంతప్రకాశ్, కె.నగేష్, యాకూబ్, రజిత, సైదమ్మ, సిరికొండ శ్రీను,కుంకు తిరపతయ్య, ఎడ్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ స్క్రీనింగ్‌ను ప్రారంభం

## ఖమ్మం నగర మేయర్

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా 200మందికి మహిళ పారిశుద్ధ్య కార్మికులు మధుమోహం, రక్తపోటు, గుండె ఆరోగ్యం, ఊబకాయం, క్యాన్సర్ వంటి నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల (ఎన్‌సీడీలు) కోసం ఉచితంగా పరీక్షలు నిర్వహించిన గ్రేస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు సుమారు 200మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందించే మంచి కార్యక్రమాన్ని



నిర్వహిస్తున్న గ్రేస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్యాన్సర్ అనే మహమ్మారిని ఏ విధంగా నియంత్రించవచ్చు... క్యాన్సర్ వ్యాధులు ప్రమాదకరమైన క్యాన్సర్లు కాదని ప్రతి క్యాన్సర్ వ్యాధికి చికిత్స ఉందని వారు తెలిపారు. భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని. ఖమ్మం ప్రజలు క్యాన్సర్ చికిత్స కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మన కార్యాలయానికి వచ్చి అందరికి స్క్రీనింగ్ చేయిస్తున్నారు. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారు ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు అందుబాటులో లేని, ఖరీదైన క్యాన్సర్ సంరక్షణను తీసుకువస్తూ, ఆధునిక డయాగ్నస్టిక్‌తో కూడిన బస్సులో స్క్రీనింగ్ చేస్తూ ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించాలి... అందుకు ఆరోగ్యం సహకరించాలని ఆరోగ్య పరీక్షలు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. మహిళా ఆరోగ్యవంతంగా ఉంటే కుటుంబం గాని, సమాజం గాని ఏ విధంగా అభివృద్ధి ఉంటుందో తెలిపారు. వారందరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఉప మేయర్ ఫాతిమా జోహారా ముక్తార్, స్థానిక కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, సహాయ కమిషనర్ మల్లీశ్వరి, డా॥ వీరపునేని ప్రదీప్, క్యాన్సర్ సర్జన్ డా॥ శ్రీకాంత్, గ్రేస్ సర్వీస్ సొసైటీ బిషప్ జాకబ్ డా॥ చిన్నబాబు, సుంకవల్లి, డా॥ ప్రమీలారాణి, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిరంజన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ, తహ సిల్దార్ జీ.జ్యోతి, ఎంపీడీవో జీ. శ్రీనివాసన, పాఠశాల ఎస్‌వో విజయలక్ష్మి, కార్యక్రమ ఇంచార్జ్ నందిత, జీఈసీవో



నిర్మల, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, ఆర్.ఐ వెంకటేశ్వర్లు, ఎంపీవో పీ.జనార్ధన్‌రెడ్డి, పాచిల్ల సర్పంచ్, పందుల రేఖ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ర్యాంకు సాధించే దిశగా ఖమ్మం కార్పొరేషన్

## నగర మేయర్

**ఖమ్మం కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :**

స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో మొదటి ర్యాంకు సాధించే దిశగా ఖమ్మం కార్పొరేషన్ ముందంజలో ఉండాలని నగర మేయర్ పూనుకొల్లు నీరజ శనివారం పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో భాగంగా ఈసారి ఖమ్మం నగరం ఓడీఎఫ్‌ప్లస్ దిశగా అడుగులు వేస్తుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం ఓడిఎస్ ప్లస్‌గా సాధించే దిశగా ఎస్ఎఫ్‌టీపీ ప్లాంటును 59వ డివిజన్ దానవాయిగూడెం నందు ఎకరం స్థలంలో ఏర్పాటు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ అండర్ టేకింగ్‌లో 16ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకు వాహనాలను ఏర్పాటు చేసి వారికి లైసెన్సులు ఇచ్చి మిషన్‌రీల ద్వారా సెప్టిక్ ట్యాంకులను ఏ విధంగా క్లీన్ చేయాలని, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో శిక్షణ ఇచ్చి వారిలో సెప్టిక్ ట్యాంక్‌లను మిషనరీ ద్వారా లిపన్ల చేసి దానవాయిగూడెం ప్లాంటులో ఎరువుగా తయారు చేసి హరితహారం మొక్కలను ఎరువుగా వాడే విధంగా మన ముందుకు వెలుతున్నాము. అదే విధంగా త్రిప ఒక్క ఇంటి నుండి సెప్టిక్ ట్యాంకులను ప్రతి 3సంవత్సరాలకు ఒకసారి క్లీన్ చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 14420ను అందుబాటులో ఉంటుంది. ఈ నెబరుకు పోన్ చేసి మన యొక్క సెప్టిక్ ట్యాంకును డ్రైనేజీలను క్లీన్ చేసుకునుట కొరకు ఉపయోగించుకోవాలని తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఈసారి గార్బేజ్ ఫ్రీ సీటీ 3స్టార్ రేటింగ్‌కు ఖమ్మం కార్పొరేషన్ సన్నిద్దం అవుతుంది. అందులో భాగంగా ఎక్కడ చెత్త పాయింట్లు లేకుండా చూడటం డ్రైన్స్‌లలో చెత్త లేకుండా చూసుకోవడం పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవటం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం సుందరీకరణ మొదలైన అంశాలపై దృష్టి సారించాలని, స్వచ్ఛ పర్వేక్షణలో ర్యాంకులు సాధించుట కోరకు అందరూ ఉద్యోగ యంత్రాంగం ప్రజా ప్రతినిధులు అందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పువ్వాడ అజయ్‌కుమార్ చొరవతో మురికి కూపంగా ఉన్న గోళ్లపాడు ఛానల్‌ను ఎంతో సుందరీకరణ చేసి పార్కులను ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన వాతావరణ ఏర్పాటు చేసినందుకు గాను వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గొల్లపాడు ఛానల్ ఆదునికరణకు స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఫస్ట్ ర్యాంకు రావాలని కోరారు.

# కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

అయన మాట్లాడుతూ కంటి సమస్యలు దూరం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1లక్ష 6వేల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 19వేల కళ్లద్దాలు అందజేసినట్లు తెలిపారు. అనంతరం బిపి, షుగర్ ఎన్‌డిసి మందుల కిట్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ కేసా రవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్లు గీతావాణి, కె.జయ, డిఎంఓ రవిశంకర్, సిహెచ్ఓ శ్రీనివాస్‌స్వామి, వాసుదేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్ గుర్తింపునకు సహకరించాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)




స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ విద్యార్థులకు న్యాక్‌లో భాగంగా స్టూడెంట్స్ సంతృప్తికరమైన సర్వే(ఎస్ఎస్ఎస్) పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ ధర్మానాయక్ విద్యార్థులు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా తమ ఈమెయిల్స్‌ను చెక్ చేసుకోవాలని, న్యాక్ నుండి ఏవైనా మెయిల్స్ వస్తే తప్పకుండా వాటికి స్పందించి తగిన సమాచారం నింపి పంపాలని కోరారు. అదే విధంగా ఓపెన్ యూనివర్సిటీలో చదివిన పూర్వ విద్యార్థులందరూ ఏప్రిల్ నెలలో జరిగే న్యాక్ పీర్ టీమ్ విజిట్‌లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ కోఆర్డినేటర్లు ఎం. నాగు, సైదిరెడ్డి, సురేష్, సైదా, అధ్యాపకులు రామారావు, శ్రీదేవి, ఇతర కౌన్సిలర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుకన్య సమృద్ధి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి


నడిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



దేశవ్యాప్తంగా తపాలా కార్యాలయాల్లో సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా ఖాతాలను తెరిచేందుకు దరఖాస్తులు చేసుకోవాలని నడిగూడెం తపాలా కార్యాలయ సబ్ పోస్ట్ మాస్టర్ భానుశ్రీ తెలిపారు. శనివారం సదరు పథకంపై ప్రచారం చేసి అవగాహన కల్పించారు. ఈ నెల 6 నుండి 10వ తేదీ వరకు 10 సంవత్సరాలలోపు వయస్సు గల ఆడపిల్లలు సుకన్య సమృద్ధి ఖాతాలను తెరవాలని సూచించారు. దరఖాస్తు పత్రాలు తమ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఢిల్లీలో జరుగు యాంర్రీ పెక్స్ 2023 జాతీయ స్థాయి ఫిలెట్లీ ఎగ్జిబిషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా సుకన్య సమృద్ధి పథక ఖాతాలను తెరుస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరబాబు, అహ్మద్ షరీఫ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యస్థాపనే ప్రభుత్వ ధ్యేయం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో తెలంగాణ రైతుబంధు సమితి నూతన క్యాలెండర్‌ను శనివారం ఎంపిపి చింతా కవితారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా రైతుబంధు, రైతుభీమా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు. రైతును రాజును చేయాలని, రైతు రాజ్య స్థాపనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కెసిఆర్ రైతు పక్షపాతి అన్నారు. అనంతరం ఎంపిపిను వ్యవసాయాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ వాసు, మండల వ్యవసాయాధికారిణి పాలెం రజిని, ఏఈవోలు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు, సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



ప్రజా గోస – బిజెపి భరోసా కార్యక్రమాన్ని శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం దేవరశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన బిజెపి మండల రూరల్ కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ తీసుకవచ్చిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి తెల్లరేషన్‌కార్డు ఉన్న వారందరికీ అమలు పరచాలని, ఇళ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరకుండా రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి నిరుద్యోగ యువతను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో యరగాని రాధాకృష్ణ, చలిగంటి ప్రమీల, గాదరి పుల్లారావు, యరబోయిన శ్రీను, మెండెం వెంకయ్య, కంకణాల అన్నప్ప, మెండెం తిరపయ్య, నేర్నకంటి పవన్, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేజనా ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి


మునగాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)




విద్యార్థులు సర్వేజనా ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు కవితారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేసి మాట్లాడారు. పేదరికాన్ని జయించాలంటే ఒక్క విద్యతోనే సాధ్యమవుతుందని, విద్యార్థులందరూ పరీక్షలు సమీపిస్తున్నందున స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అదే విధంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్లవేళలా సహాయ సహకారాలు అంద జేస్తామన్నారు. అనంతరం దక్షిణ భారతదేశ స్థాయిలో సైన్స్ ఫెయిర్‌లో ద్వితీయ బహుమతి పొందిన షేక్ జాఫర్, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో అవార్డు పొందిన ఉపాధ్యాయురాలు చంద్రజ్యోతిని ఆమె ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎంఎల్ఎన్‌రెడ్డి, ప్రసాద్, నారాయణరెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు, ముకుందాపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు బండారు నాగేశ్వర రావు జయలక్ష్మి దంపతులు రూ. 25 వేలు శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు ప్రథమ సంవత్సరం విద్యార్థినిలకు ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థినిలు తమ జూనియర్ విద్యార్థినిలకు మార్గదర్శకంగా నిలవాలని, కళాశాలలో విద్యార్థినిలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం నుండే విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలన్నారు. కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థినిలు జూనియర్ విద్యార్థినిలకు ఆదర్శంగా నిలుస్తూ స్నేహపూర్వకంగా మెలుగుతూ ఉండాలని తెలిపారు. అదే విధంగా ఆంగ్లభాషపై నైపుణ్యం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్‌కుమార్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాగార్జునరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. కృష్ణారావు, వివిధ విభాగాధిపతులు రమేష్, నరేష్‌రెడ్డి, ఎజాజ్, స్రవంతి, జనార్ధన్, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

## ఘనంగా ఫేర్‌వెల్‌డే వేడుకలు

మునగాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)




స్థానిక మోడల్ స్కూల్‌లో శనివారం ఫేర్‌వెల్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిడివో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉత్సాహంగా, సంతోషంగా గడిపిన బాల్యంకు సార్థకత లభించాలంటే భవిష్యత్‌లో విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇష్టపడి చేసే దేనినైనా అవలీలగా సాధించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల బస్‌పాస్‌ల జారీకి శిబిరాలు

నడిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

మండలంలోని దివ్యాంగులకు కోదాడ ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్‌పాస్‌ల జారీకి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ నెల 5న నడిగూడెం, 6న వేణుగోపాలపురం, 8న రత్నవరం, 10న చాకిరాల, 11న శ్రీరంగాపురం, 13న కరివిరాల, కేశవాపురం గ్రామాలలో బస్‌పాస్‌ల జారీకి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు, పాస్‌ఫోటో తీసుకుని శిబిరాలకు హాజరు కావాలన్నారు. ఆయా గ్రామపంచాయితీ కార్యాలయాల్లో క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

మునగాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గవిని శ్రీనివాస్ యాదవ్ కుమార్తె వివాహ మహోత్సవంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్, నాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, రాంకోటిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు నిర్వహించే ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిలుకూరి రామకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని రాజిరెడ్డి హాస్పిటల్ వద్ద ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా నల్లగొండ లయన్స్ క్లబ్, లయన్స్ క్లబ్ నల్లగొండ ఐకాన్ ఆధ్వర్యంలో మలక్‌పేట యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. స్త్రీలకు వచ్చే గర్భకోశ క్యాన్సర్ వ్యాధి నివారణకు పాప్‌స్మియర్, పురుషులలో ప్రొస్టేట్ క్యాన్సర్ నివారణకు సంబంధించిన పిఎస్ఏ పరీక్షలు, బిపి, షుగర్, గుండెకు సంబంధించిన ఈసీజీ, టుడి ఈకో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఆంకాలజిస్టు డాక్టర్ ఎల్. రోహిత్‌రెడ్డి ఉచిత కన్సల్టెన్సీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి డాక్టర్లు శివాని, వైష్ణవి, లయన్స్‌క్లబ్ ఐకాన్ అధ్యక్షుడు ఎస్‌కెఆర్ అన్సారీ, ప్రధాన కార్యదర్శి గోపగోని యాదగిరి, కోశాధికారి ఎరమాద అశోక్, డాక్టర్లు సిహెచ్. పుల్లారావు, రాజిరెడ్డి, లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ సతీష్‌కుమార్, సభ్యులు ఎల్‌వి యాదవ్, వీరెల్లి సత్యనారాయణ, నిర్మల పిచ్చయ్య, సైదులు, మందడి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనపై దృష్టిసారించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే లక్ష్యాన్ని ఎంచుకుని సాధనకు కృషి చేయాలని సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ బండారు కవిత అమరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. అవకాశాలను ఉపయోగించుకుని చదువులో రాణించి ఆశించిన లక్ష్యం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేస్ ఐఐటి అకాడమీ చైర్‌పర్సన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ఫౌండేషన్ సభ్యులు ఎంఎల్ఎన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మైనం శోభన్‌బాబు, సామినేని శ్రీనివాసరావు, కత్తి వెంకటేశ్వర్లు, మిరాజుద్దీన్, మౌలానా, సుబ్రహ్మణ్యం, అహల్యాదేవి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

చిట్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో శనివారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు, వివిధ రాజకీయ ప్రముఖులుగా, అధికారులు, ఉపాధ్యాయులుగా చక్కని అభినయాన్ని ప్రదర్శించారు. స్వపరిపాలన ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సాధకబాధకాలను విద్యార్థులు స్వయంగా తెలుసుకోవడానికి స్వపరి పాలనా దినోత్సవం ఒక వేదిక అని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠాలను అర్థం చేసుకుని చక్కని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెద్ది నరేందర్, డైరెక్టర్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, షమీమ్, ఎం. ఆనంద్, యాదయ్య, జ్యోతి, జుబేదా, స్వాతి, సుధారాణి, ధనలక్ష్మి, రమాదేవి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కార్యవర్గ సమావేశం

చిట్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)




ఈ నెల 15 ను ండి 25వ తేదీ వరకు జరిగే చిన్న బహిరంగ సభలను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్ పిలుపునిచ్చారు. ఈ చిన్న బహిరంగ సభలు గ్రామాల్లో శక్తి కేంద్రం ఇంచార్జిల అధ్యక్షతన జరుగుతాయని తెలిపారు. బూత్, మండల కమిటీలు పార్టీ సంస్థాగత విషయాలు పూర్తి స్థాయిలో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, మండల ఇంచార్జి వేదాంతం గోపినాథ్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, బిజెపి నాయకులు శేపూరి రవీందర్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు రూపని లింగస్వామి, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాస శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కూరెల శ్రీను, జిట్టా కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొడిగె లక్ష్మయ్య, గంజి గోవర్ధన్, బిజెవైఎం మండల అధ్యక్షుడు గర్ల నరేష్, ఓబీసీ మోర్చా నాగాచారి, సీనియర్ నాయకులు వాసుదేవ్, వెల్లి రాఘవరెడ్డి, పల్లపు బుద్ధుడు, బూత్ అధ్యక్షుడు, కార్యకర్తలు, శక్తి కేంద్రం ఇంచార్జిలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



బిజెపి రాష్ట్ర యువ నాయకులు నాగం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ నాగం వర్షిత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం నల్లగొండ పట్టణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు దేవరకొండ రోడ్డు వైఎస్ఆర్ విగ్రహం నుండి భాస్కర్ టాకీస్, ఆర్‌పి రోడ్, గడియారం సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో నాగం వర్షిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చింత ముత్యాలరావు, యాదగిరి చారి, సిద్దు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వస్త్రాలు అందించాలి

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

ప్రజలకు నాణ్యమైన దుస్తులను అందించాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి నిర్వాహకులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రేమండ్ డీఎల్ఆర్ ఫ్యాషన్ షోరూమ్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా షోరూమ్ నిర్వాహకులు దూసరి రామస్వామి మాట్లాడుతూ షోరూమ్‌లో డైమండ్స్, ఎన్‌జీఎస్, అరవింద్, సియారామ్, లెనిన్ కాటన్ వస్త్రాలు సరసమైన ధరలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 20 శాతం తగ్గింపు ధరలతో వినియోగదారులకు అందజేస్తామని తెలిపారు.



## నేడు ఎమ్మెల్యే పర్యటన

చిట్యాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

మండలంలోని నేరడ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నేరడలో పర్యటించనున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్యయాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

శాలిగౌరారం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)




క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని మండల అసిస్టెంట్ పారా మెడికల్ ఆఫీసర్ వంటెపాక అమర్ కుమార్ అన్నారు. క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కస్తూరిబా బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అమర్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలరాయినిగూడెం సర్పంచ్ గౌర వీరయ్య, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుడిగె శ్రీనివాస్, దునక వెంకన్న, ప్రతినిధులు దామెర్ల శ్రీనివాస్, బల్లెం ప్రణయ్ తరంగ్, క్షయ వ్యాధి మండల సూపర్‌వైజర్ యాసారపు రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌డే సందర్భంగా పండ్లు పంపిణీ

కనగల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)



సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్ శివలీల మాట్లాడుతూ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారి క్యాన్సర్‌కి మనోధైర్యమే మందు అని, క్యాన్సర్ బాధితులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా క్యాన్సర్‌పై పోరాడాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్స్ ప్రవీణ్, అశోక్, శంకర్, ఆర్ఎంపిలు ఇబ్రహీం, జితేందర్, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా సీనియారిటీ లిస్టును రూపొందించాలి

నడిగూడెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో భాగంగా దరఖాస్తులు చేసుకున్న గడువు పూర్తి అయినందున ఫైనల్ సీనియారిటీ లిస్టు, ప్రక్రియ పారదర్శకంగా రూపొందించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. భిక్షం కోరారు. సీనియారిటీ జాబితా తప్పుల విషయమై స్వీకరించిన అభ్యంతరాలను పరిశీలించి అర్హులైన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా సీనియారిటీ లిస్టు తయారు చేయాలన్నారు. ప్రిఫరెన్షియల్ కేటగిరి, స్పౌజ్ ఉపాధ్యాయుల ఫైనల్ సీనియారిటీ రూపొందించక ముందే వెరిఫై చేసి ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రక్రియను పూర్తిగావించాలన్నారు.

## నేడు శ్రీ వెంకటేశ్వరస్వామి తిరు కళ్యాణ మహోత్సవం

మునగాల, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకలు నేడు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ, దేవాలయ ప్రధాన అర్చకులు తెలిపారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఈ నెల 6వ తేదీన గరుడ సేవతో ముగియనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం నిరంతర కృషి

## : కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం కస్తూరి ఫౌండేషన్ నిరంతరం పాటుపడుతుందని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పాఠశాల సిబ్బంది ద్వారా తెలుసుకుని రూ.4.25 లక్షలతో సానిటరీ వర్క్స్‌ను చేపట్టారు. శనివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కస్తూరి చరణ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నేళ్లుగా కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పేదరికంలో ఏ విద్యార్థి కూడా చదువుకు దూరం కావొద్దనే ఉద్దేశంతోనే తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టామన్నారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ భవానీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో



కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు సాగర్ల లింగయ్య, రమేష్, శ్రావణ్, రామకృష్ణ, మహేష్, రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి, జహంగీర్, వీరమల్ల కార్తీక్, రామకృష్ణ, సాయి, శివ, శ్రీధర్, ఉపాధ్యాయులు తదితరులున్నారు

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ధర్నా

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.4000 కోట్ల ఉపకార వేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చౌటుప్పల్‌లో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్, మండల అధ్యక్షులు రాజ్ పెరియార్‌లు మాట్లాడుతూ గత రెండు సం.రాలుగా పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఇంటర్ పూర్తి చేసి సర్టిఫికేట్ల కోసం కళాశాలల చుట్టూ తిరుగుతున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాష్, సాతిరి మనోజ్, విఘ్నేష్, శ్రావణ్, సాగర్, వెంకట్, సుర్జిత్, సాయికిరణ్, పృద్వీరాజ్, సందీప్, ప్రవళిక, గీత, అఖిల, పూజ తదితరులున్నారు.

# గీత కార్మికుల హామీలను వెంటనే అమలు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గీత పనివారుల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం గీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సం.ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్, ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌లు గీత కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. గీత కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నీళ్ల గాలయ్య, నీళ్ల యాదయ్య, గంగాపురం శ్రీరాములు, బాలగోని మల్లేశం, బొమ్మగాని చంద్రయ్య, అయిటపాముల అంజయ్య, బత్తిని మల్లేశం, వీరమల్ల శ్రావణ్ తదితరులున్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు పారదర్శకంగా ఉండాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనందభాస్కర్ అన్నారు. మండలంలోని ఖాళీలన్నింటిని జాబితాలో నిష్పక్షపాతంగా చూపించాలని జివో.నెం.317, 610, అంతర్ జిల్లా బ దిలీలలో సూర్యాపేట జిల్లాకు వచ్చిన వారి వివరాలను వెల్లడించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం జాబితాలో కేటాయించాలన్నారు. రాయల్ స్టాండింగ్‌ల ఉపాధ్యాయుల వివరాలను పొరపాటుగా కావాలని తప్పుడు సమాచారం అంది చే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సంఘం అయినా, అధికారులైనా డిఈవో కార్యాలయం ఉద్యోగులు కా నీ, టెక్నీషియన్‌గానీ ఎట్టి పరిస్థితుల్లోను అక్రమాలకు అవకాశం ఇవ్వకుండా బదిలీలు, ప్రమోషన్లలో రాష్ట్ర స్థాయి లో పారదర్శకంగా ఉండాలని ఆయన తెలిపారు. ఆయన వెంట తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షుడు గుడిపాటి నరేష్, జి.వెంకటేశ్వర్లు, ఆర్.ఉమారాణి, అజయ్‌కుమార్, కవిత, శ్రీలతలు పాల్గొన్నారు.

# నేడు నుంచి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌ను ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరుగుతుందని సర్పంచ బొర్ర సంతోష రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# నేటి నుండి దివ్యాంగుల బస్‌పాస్ క్యాంపులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలంలోని దివా ్యంగులకు సబ్సిడీ బస్‌పాస్‌లను ఇచ్చేందుకు గాను బస్‌పాస్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీహర్ష తెలిపారు. ఈ నెల 5వ తేదీన నడిగూడెం, 6న వేణుగోపాలపురం, 7న జగన్నాథపురం, 8న రత్నవరం, 11న చాకిరాల, 12న శ్రీరంగాపురం, 13న కరివిరాల, కేశవాపురం గ్రామాల్లో శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో పాటు పాస్‌ఫోటోలను వెంట తీసుకుని శిబిరాలకు రావాలన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీసేవలు

మేళ్ళచెరువు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీసేవలు, పంచామృతాభిషేకములు, సహస్రనామార్చనలు, సప్త హారతులు, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని నరి ్ంహాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కుంట్లగూడెంలో 'దివీస్' ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



దివీస్ యాజమాన్యం గ్రామాల అభివృద్ధి కోసం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని కుంట్లగూడెం సర్పంచు మిర్యాల పారిజాత గోపాల్ అన్నారు. దివీస్ యాజమాన్యం కుంట్లగూడెం గ్రామంలోని జెడ్పీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥శశిధర్ ఆధ్వర్యంలో సుమారు 150 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, వి.వంశీకృష్ణ తదితరులున్నారు. అదే విధంగా నేలపట్ల గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచు సిహెచ్.వేణుగోపాల్ ప్రారంభించగా, పశువైద్య అధికారి డా॥పృద్వీరాజ్ ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్, వార్డు సభ్యులు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, అధికారులు ఎస్.సాయికృష్ణ, రైతులు పాడి రైతులు తదితరులున్నారు.

# బ్రహ్మోత్సవాల గోడ పత్రికల ఆవిష్కరణ

బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడెం గ్రామంలోని శ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల గోడ పత్రికలను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఉప సర్పంచు రాపాక జంగయ్య, దేవాలయ చైర్మన్ దండేబోయిన స్వామి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామారావుగౌడ్, కునోజి నరసింహాచారి, ఉత్సవ కమిటీ సభ్యులు పంజాల బాలాజీగౌడ్, మంచాల నరహరి, పంజాల విజయ్‌కుమార్, తాళ్ల జంగయ్య, అల్వాల దుర్గయ్య, మంచాల వెంకటస్వామి, పంజాల నవీన్, తాళ్ల రాజశేఖర్, మాజీ సర్పంచు గన్నబోయిన సత్యనారాయణ, గ్రామ వార్డు సభ్యులు మంచాల పద్మాకుమార్, మునుకుంట్ల సత్యనారాయణ, మంచాల ప్రభాకర్ తదితరులున్నారు.

# బీబీనగర్‌లో రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం

బీబీనగర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి శనివారం బీబీనగర్‌లో బిజెపి మండల నాయకులు పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, నాయకులు కొలను లక్ష్మారెడ్డి, రక్షని కృష్ణ, సతీష్ నాయక్, సామల ప్రవీణ్‌రెడ్డి, రాజు నాయక్, భాస్కర్‌రెడ్డి, అంబటి చంద్రయ్య, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, శివ, రాజు తదితరులున్నారు.

# నర్సరీ పనులను పరిశీలించిన ఎంపిడివో: మోహన్‌రెడ్డి

పెద్దఅడిశర్లపల్లి,ఫిబ్రవరి04,(ప్రభాతవార్త):
మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామీ పథకంలో 8వ విడత హరితహారం కోసం ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఎంపిడివో మోహన్‌రెడ్డి,ఎపివో శ్రీనివాస్ అన్నారు.శనివారం నాడు ఆయన మండలంలోని దుగ్యాల,తిరుమలగిరి, మేడారం,మల్లాపురం,వద్దిపట్ల గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న నర్సరీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎలాంటి మొక్కలు కోరుకుంటున్నారో, అవే మొక్కలను పెంచాలని అలా చేస్తే ప్రజలు మొక్కలను ఇష్టంగా పెంచుతారని అప్పుడే ప్రభుత్వం లక్ష్యం వందశాతం నెరవేతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని నర్సరీల పనులను పూర్తి చేసి విత్తనాలను నాటాలని ఆయన సంబందించిన అధికారులకు సలహాలు,సూచనలు చేయడం జరిగింది, అదేవిధంగా మండలంలోని ఉపాధిహామీ కూలీలు పనులను సద్వి



నియోగం చేసుకోవాలని తెలిపారు.నర్సరీ పనుల విషయంలో సంబందించిన అధికారులు నిర్లక్ష్యం చేయకుండా త్వరగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపివో శ్రీనివాస్,ఇంచార్జీ ఈసీ దశరధరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్‌అసిస్టెంటులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత


హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు మోడల్ కాలనీలో నివాసం ఉంటున్న చల్లా వెంకటరమణ ఇటీవల అనారోగ్యంతో మరణించింది. బాధిత కుటుంబాన్ని 24వ వార్డు కౌన్సిలర్ గుంజ భవాని, 4వ వార్డు కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, మలిదశ ఉద్యమకారుడు యల్ల విజయ్‌లు స్థానిక వార్డు సభ్యులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యంను అందజేశారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డ్ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, జోగి వెంకన్న, సనిగంటి రామకృష్ణ, ముగ్గు నాగేశ్వరరావు, కాసాని గోపి, మంచాల బాలకృష్ణ, వేముల శ్రీను, రాగుల హరి తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కేజీల కణితి తొలగింపు

హుజూర్‌నగర్ ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త



పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్‌లో 5 కేజీల కణితిని ఆపరేషన్ చేసి డాక్టర్లు తొలగించారు. వివరాలలోకి వెళితే పాలకీడు మండలం మీగడంపాడుతండాకు చెందిన కాంతి కడుపునొప్పితో పట్టణంలోని ఆక్సిజన్ ఆస్పత్రిలో చూపించుకుంది. డాక్టర్ ఆమెను పరీక్షించి స్కానింగ్ చేయించగా అందులో కణితి ఉందని తేలగా డాక్టర్ వెంకటాద్రి నాయక్ శనివారం ఆపరేషన్ చేసి 5 కిలోల కణితిని తొలగించాడు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ మేనేజ్‌మెంట్ రవీందర్‌నాయక్, డాక్టర్ కృష్ణ, కోటేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలబిందెల రామచంద్రు, కందుకూరి భిక్షపతి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

తిరుమలగిరి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
జడ్‌పిహెచ్‌ఎస్ తిరుమలగిరిలో 2000సంవత్సరం బ్యాచ్ ఇటీవల మరణించిన పూర్వ విద్యార్థి పాలబిందెల రామ చంద్రు కుటుంబానికి రూ.30వేలు, కందుకూరి భిక్షపతి కుటుంబానికి రూ.20 వేలు స్నేహితులు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రామచంద్ర, భిక్షపతిలు 2000 సంవత్సరం మాతోపాటు చదువుకున్నారని, ప్రమాదవశాత్తు మరణించడం దురదృష్టకరమని, మావంతు సాయంగావారి కుటుంబానికి శనివారం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ ఖాసిం, కందుకూరి సుధాకర్, పందగ శారద, పానుగంటి గణేష్, కందుకూరి శంకర్, లింగన్న, రమణశ్రీ, చాంద్‌పాషా, ప్రసాద్, యాదమ్మ, రెడ్యానాయక్, గణేష్, నరేష్, రమేష్, మధుసూదన్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు మండలాల విద్యార్థులకు సోమవారం స్థానిక సెలవు

మఠంపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
దురాజ్‌పల్లి లింగమంతుల పెద్దగట్టు జాతర సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి నాలుగు మండలాల పాఠశాలలకు స్థానిక సెలవుగా ప్రకటించడం జరిగి ందని మండల విద్యాధికారి పానుగోతు శత్రునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఈనెల 6వ తేది సోమవారం స్థానిక సెలవును ప్రకటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాల మేరకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## నూతన తహశిల్దార్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపిటిసి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త




నార్కట్‌పల్లి మండల నూతన తహశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పులి సైదులును కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు నార్కట్‌పల్లి ఎంపిటిసి-2 పుల్లెంల ముత్తయ్య .గ్రామ ప్రజల సమస్యలను తీర్చి ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలని కోరారు.ఆయన వెంట నాయబ్ తహశిల్దార్ మురళీమోహన్, పట్టణ నాయకులు ప్రజ్ఞాపురం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## జడ్పీ చైర్మన్‌ను కలిసిన తహశిల్దార్,అధికారులు

### మండల అభివృద్ధికి కృషి చేయాలి-జడ్పీ చైర్మన్

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త



నార్కట్పల్లి మండల అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి పూర్తి కృషి చేయాలని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం నార్కట్‌పల్లి నూతన తహశిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన పులి సైదులు జడ్పీ చైర్మన్‌ను ఆయన నివాసంలో మార్యాద పూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా బండ నరేందర్ రెడ్డి నూతన ఎమ్మార్వోకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జడ్పీ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, నాయబ్ తహశిల్దార్ మురళీమోహన్‌లు పాల్గొన్నారు.

## నేడు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

మఠంపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
మండలకేంద్రంలోని శుభవార్త చర్చి ఆవరణలో ఆదివారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేసినట్లు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుభోదయ యువజన సంఘం సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలకేంద్రంలోని శుభవార్త దేవాలయ కమిటి, శుభోదయ యువజన సంఘం ఎంఎంజె క్యాన్సర్ హాస్పటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గర్భసంచి, రొమ్ము,నోటి క్యాన్సర్‌ను ముందుగా గుర్తించేందుకు ఈ శిబిరం ఎంతో దోహదపడుతుందని ప్రజలు ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉదయం 10 గంటల నుండి పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు.

## ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

### సుఖవ్యాధుల పట్ల అవగాహన

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త




ప్రమాదకరమైన హెచ్.ఐ.వి. ఎయిడ్స్,టిబి మరియు ఇతర సుఖవ్యాధుల వ్యాప్తిని అరికట్టడం మరియు వాటి వ్యాప్తిని నివారించడానికి తనుకోవలసిన జాగ్రత్తల పట్ల చైల్డ్ ఫండ్ ఇండియా ఆధ్వర్యంలో మండలంలోని చెర్వుగట్టులో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాధుల వ్యాప్తిని నివారంచడానికి కండోమ్‌ల వాడకంపై వారు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిఆర్‌పి భిక్షమయ్య, సూపర్‌వైజర్ జయ్‌కుమార్, ఎల్‌డబ్ల్యుఎస్ ముంత నర్సింహ్మా, కృష్ణయ్య, వెంకన్న, ప్రభ, కృష్ణకళ అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి సోమిరెడ్డి మృతి పట్ల సామాజిక తెలంగాణ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శనివారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐరాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గసభ్యులు ఎల్లెంల యాదగిరి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

తిరుమలగిరి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన పాలబిందెల రామచంద్రు దశదిన కర్మ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్, టిఆర్‌ఎస్ నాయకులు గిలకత్తుల ప్రియలత రాముగౌడ్‌లు శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. రామచంద్రు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు పాలబిందెల సుభాష్, వెంకటేశ్వర్లు, రవి, ఎల్సోజు మహేష్, కిశోర్ తదితరులున్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

మరిపెడ, ఫిబ్రవరి 04, (ప్రభాతవార్త:
గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపాలిటీ కేంద్రం గురుకుల పాఠశాల వద్ద శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా, నూతనకల్ మండలం, బిక్కుమల్ల గ్రామానికి చెందిన కాశబోయిన వెంకన్న (42) మరిపెడ బంగ్లాలోని తన తమ్ముని ఇంటికి ద్విచక్ర వాహనంపై వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో గురుకుల పాఠశాల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర నాయకులను విడుదల చేయాలని వినతి



**దేవరకొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీస్ రిక్రూట్ మెంట్ ప్రక్రియలో ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాలలో అవకతవలకు జరిగాయని, నిరుద్యోగ సమస్యలు పరిష్క రించాలని, స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని అసెంబ్లీ వద్దకు వెళ్లుతుండగా ఎస్ఎస్యుఐ నాయకులను శుక్రవారం అక్రమంగా అరెస్టు చేయడాడన్ని తీవ్రంగా ఖండిస్తూ తక్షణమే విడుదల చేయాలని శనివారం ఎస్ఎస్యుఐ దేవరకొండ నియోజకవర్గం అద్యక్షులు నేనావత్ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ తప్పులను ఎండగడుతున్నారని ఎస్ఎస్‌యుఐ రాష్ట్ర అద్యక్షులు బల్మూరి వెంకట్‌తో పాటు మరో 4 గురు నాయకులను అరెస్టు చేసి ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం టాస్క్ పోర్స్ పోలీసులు అక్కడి నుంచి తరలించి అక్కడికి తీసుకువెళ్లారు. ఎప్పుడు విడుదల చేస్తారో తెలియడం లేదన్నారు. దాదాపు 24 గంటలు కావస్తున్న ఇప్పటికి ఆచూకీ చెప్పలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ ఉందని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన మా నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామికమన్నారు. ప్రభుత్వ తప్పులను ఎండగట్టే నాయ కులను, విద్యార్థి సంఘాలను అరెస్టు చేస్తుందని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీ ఆర్ అడుగడుగునా ఉద్యమ నాయకులను తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేయడానికే ప్రభుత్వం కుట్ర పన్ని విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ ఎస్‌యుఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు సాజీద్, కార్తీక్, సోహెల్, సందీప్, అకిల్, జోయల్ తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకుల కొరకు" మెగా జాబ్ మేళా"



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకుల కొరకు మాజి ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ సహకారాలతో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మోగా జాబ్ మేళాను ప్రతీ ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రారంభించిన నాటి నుడంఇ నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్ధులకు నాణ్యమైన విద్యను అందంఇచడమే లక్ష్యంగా మారిందని అన్నారు.దనిలో భాగంగానే తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా వాలంటర్లను నియమించడం ద్వారా ఆంగ్ల విద య్యను అందించామనే, అదే విధంగా కరోనా క్లిష్టసమయంలో ప్రజలకు ఫౌండేషన్ ద్వారా అనేక సేవలను అందించామని ఆయన గుర్త చేశారు.గత నెలలో తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలకు ఉద్దపన ద్వారా సుమారు 3 నెలలు కోచింగ్ కూడా అందిం చామని అన్నారు.ఈ నెల 12న నకిరేకల్‌లో నిర్వహించే జాబ్ మేళాలో 80 పైచిలుకు ప్రైవేటు కంపెనీలు పాల్గొంటాయని దీనికి నియోజక వర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు తప్పక సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్‌లో ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 5 గ ॥ల వరకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు చరవాణి సంఖ్య 9515738729,9985858091,7287894394,9398069412లను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వేముల సత్తయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి, మట్టిపల్లి శ్రీను, ప్రైదులు, సిద్దగోని స్వామి గౌడ్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు పొదిలి శ్రీనివాస్, గోపగాని హనుమంతు,బండి నాగేశ్వర్‌రావు, పెద్దింటి రామ్మూర్తి, పేర్ల గంగరాజు, అన్నెబోయిన మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

## బోనమెత్తిన ఆడపడుచులు

## వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

## పులకించిన అడవిదేవులపల్లి



**అడవిదేవులపల్లి,4 ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఆడపడుచుల బోనాలతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.జైదుర్గ,జైజైదుర్గ అంటూ భక్తుల నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది. భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఆడవిదేవులపల్లి గ్రామ మహిషాసుర మర్థిని అమ్మవారి పున:ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం చివరిరోజు ప్రతి ఇంటినుండి ఆడపడుచులు బోనమెత్తి తరలి రావడంతో ఆలయ పరిసరాలు కనుల పండుగను సంతరించుకుంది.గ్రామంలో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక చింతన సంబురం వెల్లివిరిసింది.కొంతమంది భక్తులు శివ సత్తుల పూనకాలతో,ఊరేగింపుగా , డప్పు చప్పుళ్ల,మేళాలు, డిజెల నడుమ ఆడపడుచులు అమ్మవార్లకు బోనాలు సమర్పించడంతో భక్తజనం తరించిపోయింది. చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. యువతుల కోలాటాలు ప్రత్యేకంగా నిలిచాయి,ఆలయాల వద్ద తొక్కిసలాట జరుగకుండా మిర్యాలగూడ డిఎస్పీ పర్యవేక్షణలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన ప్రథమ జట్టు మిర్యాలగూడ,ద్వితీయ జట్టు అడవిదేవులపల్లి,తృతీయ జట్టు వాడపల్లి టీమ్ విజేతలకు ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిద్దార్థ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలాజి ఆనయక్, జెడ్‌పిటిసి కుర్ర సేవ్య, సర్పంచ్ కొత్త మర్రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, ఎంపిటిసి పేర్ల లింగయ్య, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఏఎంసి డైరెక్టర్ పోలు నాగార్జున, తినంశెట్టి కోటేశ్వర్‌రావు, కూరాకుల గోపినాథ,బండి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఈ బోనాల కార్యక్రమానికి మాజి మంత్రి జానారెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటివారు శాలువాతో ఘనంగా సత్కరించారు.



# ఆస్ట్రేలియాలో యాదగిరిశుని కళ్యాణోత్సవ వేడుకలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



ఆస్ట్రేలియా దేశంలో మెల్బోర్న్ సిటీలో తెలుగు కల్చరల్ అసోసిషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారి కళ్యాణమహోత్సవం శ్రీ రాఘవేంద్ర మఠం మురాంబీన్ నందు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణం నందు మెల్బోర్న్ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులైయ్యారు. అనంతరం ఈవో గీత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడ్జెట్ కేటాయించడమే కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహించి ఆలయ పునర్నిర్మాణము గావించినారని, తెలుగు వారు ఇండియాకు విచ్చేసిన సందర్భంలో తప్పక యాదాద్రి దేవస్థానానికి విచ్చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రుల కవాలని ఆస్ట్రేలియాలో ఉన్న తెలుగు వారందరిని కోరారు. కళ్యాణం అనంరతం మెల్బోర్న్‌లో కళ్యాణం ఏర్పాటు చేసిన ఇండియాన్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ విక్టోరియా వారికి ఏఈఓ జి.రఘు ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం ఇండియాన్ కల్చరల్ అసోసియేషన్ వారు ఈఓ, ఏఈఓ అర్యక స్వాములకు సన్మానించారు.

# శక్తి కేంద్రాలు బలోపేతం చేయాలి



**మోతె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ శక్తి కేంద్రాలను గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలి బీజేపీ వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. శని వారం మండల కేంద్రంలో బీజేపీ ముఖ్యకార్యకర్తల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల పది నుండి ఇరవై ఐదు వరకు మండల వ్యాప్తంగా ఉన్న శక్తి కేంద్రాలను రాష్ట్ర నాయకులు సందర్శించడం జరుగుతుందని, మండలంలోని సుమారు పదిహేడు శక్తి కేంద్రాలు, అందరు బాధ్యతతో గ్రామ గ్రామాన బీజేపీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బానోతు శ్రీనునాయక్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల రామ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు కోడిశె వెంకన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొత్త ధర్మరెడ్డి, బీసీ మోర్చా మండల అద్యక్షులు బోంత అధ్యక్షులు కొత్త ధర్మరెడ్డి, బీసీ మోర్చా మండల అద్యక్షులు బొంత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల మొఖం చూడని ఆర్టీసి బస్సులు

**నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసి బస్సులు నడిపించక పోవడంతో విదా ్యర్థులు, వృద్ధులు,ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలకు ఆటో సౌకర్యం, ఇతర వాహనాలు రవాణాకు ఉపయోగిస్తుండటంతో గ్రామాలకు ఆర్టీసి బస్సులు నడపడంలేదు. గతంలో నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న, కల్లూరు, మేడారం, లింగాల, జాన్‌పహాడ్, గుండెబోయినగూడెం, శూన్యపహాడ్ తదితర గ్రామాలకు బస్‌సౌకర్యం ఉండేది. రవాణ సౌకర్యాల విస్తరణతో ఆర్టీసి ప్రధాన రహదారులలో ఆర్టీసి బస్‌లను నడిపిస్తూ గ్రామీణ ప్రాంతా లకు ఆర్టీసి బస్సులను దూరం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి రహదారుల నిరా ్మణం చేసి ఆర్టీసి బస్‌లను నడిపించకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం రోజుకు రెండు సార్లు గ్రామాలకు ఆర్టీసి బస్‌లను నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**కురవి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:** విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని పోలంపల్లి తండాలో చోటుచేసుకుంది. శనివారం మండలంలోని పోలంపల్లి తండాకు చెందిన బానోత్ చిన్ని అనే మహిళ తన ఇంటికి తాళం వేసి కూలి పనులకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చి చూడగా విద్యుత్ వైర్లు కాలిపోయి ఇంట్లో మంటలు చెలరేగటం వలన విలువైన వస్తువులు మొత్తం పూర్తిగా దగ్ధమయ్యాయి. దీని వలన సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లటం జరిగింది.

# ప్రకృతి సంపదను రక్షిస్తు పక్షులు, మూగ జీవాలపై ప్రేమ కల్గుండాలి

మోతె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు ప్రకృతి సంపదను రక్షిస్తు పక్షులు, మూగ జీవాలపై ప్రేమ కల్గి ఉండాలని జాతీయ జలసాధన సమితి అధ్యక్షులు దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. శనివారం మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెంలో శ్రీ వెంకటేశ్వర విద్యా సంస్థల ప్రగతి వారోత్సవాల కార్యక్రమంలో దూశ్చర్ల సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో నాణ్యమైన విద్యనభ్యసించి ఉన్న స్థానంలో చేరాలన్నారు. 1993 సంవత్సరంలో స్థాపించిన శ్రీ వెంకటేశ్వర విద్యాలయం నేటితో 30 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విద్యాలయ యాజమాన్యాన్ని అభినందించారు.



గ్రామీణ స్థాయి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి ఎంతో మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపారన్నారు. రాంపురం గ్రామానికి చెందిన రాయుడు అతని బార్య ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని తల్లికి నెలకు 1000 పింఛన్ అందజేయడం విద్యాసంస్థల యాజమాన్యం గొప్పతనానికి నిదర్శనం అన్నారు. అకాడమిక్ డీన్ అజారుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ నవోదయ, సైనిక్, ఏకలవ్య, మోడల్ స్కూల్ కొరకు ప్రత్యేక కోచింగ్ ఇవ్వబడుతుందని, హైస్కూల్ విద్యార్థుల కొరకు ఐఐటీ, జెఈఈ, నీట్, వంటి వాటి పట్టు సాధించడం కొరకు ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రగతి వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ఆటలు పోటీ నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. గోపాలరావు, నాగుల మీర, సౌజ్యా, సురేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి

## సుమారు 80 కంపెనీలతో నకిరేకల్‌లో మెగా జాబ్ మేళా

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సహాయ,సహకారంతో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రారంభించిన నాటినుండి నేటివరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మారిందన్నారు. అందులో భాగంగానే తాను ఎంఎల్ఏగా ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో వాల్లంటీర్ల ద్వారా ఆంగ్ల విద్యాను అందించడం జరిగిందని, కరోనా క్లిష్టమైన సమయంలో ప్రజలకు ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించామని వివరించారు. గతంలో తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేసే ఉద్యోగాలకు ఉద్దీపన ద్వారా 3 నెలలు ఉచిత కోచింగ్ ఇచ్చి మెటీరియల్ అందించామన్నారు. ఈనెల 12 వతేదీ(ఆదివారం) రోజున మెగా జాబ్ మేళాను నకిరేకల్ పట్టణంలోని హైస్కూల్ నందు



నిర్వహించనున్నామని, దీనికి సుమారు 80 పైచిలుగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయని, కావున నియోజకవర్గ నిరుద్యోగ, యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలని వీరేశం విజ్ఞప్తి చేశారు.సమయం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని, మరిన్ని వివరాలకు 95157 38729, 99858 58091, 7287894394, 9398069412 నెంబర్‌లలో సంప్రదించాలని మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం విజ్ఞప్తి చేశారు.

# ఆదర్శ పట్టణంగా డిండిని అభివృద్ధి చేస్తా

## డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న

డిండి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



డిండి పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. శనివారం పట్టణకేంద్రంలోని 2వ వార్డులో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు రూ.ఐదు లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సహకారంతో డిండిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, ఉపసర్పంచి నూకం వెంకటేష్, బిఆర్ఎస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు బాదమోని శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎం.ఏ.కలీమ్, పట్టణశాఖ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, మత్స్యసహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న, బిఆర్ఎస్ నాయకులు బలుముల తిరుపతయ్య,పోలం ఈశ్వరయ్య, ముదావత్ రవి, వార్డుసభ్యులు నిరంజన్, గడ్డమీది సాయి, గొడుగు శ్రీశైలం,కాలనీవాసులు పాల్గొన్నారు.

# భారత్ జోడోయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉంది

దేవరకొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: భారత్ జోడోయాత్రలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఎన్నో అనుభవాలు మిగిలిపోయాయని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు, దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల పోరం మహిళా అధ్యక్షురాలు జూలూరి ధనలక్ష్మి బాలనారాయణగౌడ్ అన్నారు. భారత్ జోడోయాత్ర ముగించుకొని ఇంటికి వచ్చిన ఆమెను శనివారం మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ రాహుల్ గాంధీ జోడోయాత్ర భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదంతో కొనసాగించారన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు ఎండ, వాన లెక్కచేయకుండా రాహుల్ గాంధీతో ప్రయాణం జీవితంలో మిర్చపోలేను అన్నారు. కార్యకర్తలు సైతం పరిస్థితులతో సంబంధం లేకుండా సంకల్ప దీక్షతో యాత్ర పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రాలతో సంబంధం లేకుండా మహిళా కార్యకర్తలతో కలిసి దేశ హితం కోసం యాత్రలో పాల్గొనడం నా రాజకీయ జీవితంలో మర్చిపోలేని ఘట్టం అని పేర్కొన్నారు. సర్పంచుల నర్సనాయక్, సుశీల లక్ష్మణ్, కడారి అయ్యన్నయాదవ్, నేనావత్ శివయ్య, సిత్యనాయక్, మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమిమ రాంసింగ్ నాయక్, అశోక్‌గౌడ్, కుమార్ నాయక్, పానుగంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మర్రూరులో బచ్చుపల్లి ఇంటింటి పాదయాత్ర

నకిరేకల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



బిఆర్ఎస్ జిల్లా నాయకులు, నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు శనివారం మండలంలోని మర్రూరులో పర్యటించారు. ఇంటింటికి పాదయాత్ర ద్వారా గ్రామంలోని సమస్యలను ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా గ్రామానికి మంజూరైన డ్రైనేజీ పనులను పరిశీలించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. ఈకార్యక్రమంలో భీమనపల్లి సతీష్, పుట్ట వెంకటమ్మ, పుట్ట శ్రవణ్, ఉపేందర్, సైదులు, నక్కల గణేష్, కుర్ర నాగరాజ్, మంగదిడ్ల మహేష్, లోడంగి అజయ్, పుట్ట సైదులు, నాగార్జున, భీమనపల్లి నాగేష్, వంశీ సతీష్, నకరికంటి మధు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్‌పంపిణీ

నకిరేకల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



లయన్స్‌క్లబ్ ఆఫ్ నకిరేకల్ సెంటేనినియల్ డిస్ట్రిక్ 320 ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు ఆల్ ఇన్‌వన్ బుక్స్‌ను శారద జనరల్ స్టోర్స్ భారతి శ్రీపద్ శెట్టి కరవార్,కర్నాటక వారు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారిడి చంద్రశేఖర్‌శెట్టి,ట్రెజరర్ కందాల వెంకట్ రెడ్డి,యన్నమనీ శ్రీనివాస్,కందాల ప్రేమ్‌నాథ్‌రెడ్డి,యనాల రాంరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయినులు సరిత, శైలజ,అండాలు, సాహెబా, శ్రీలత, కోమలి, క్రిష్ణ మోహిని, అశోక్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఎక్కడ

## - సిపిఐ రైతుసంఘం సూటి ప్రశ్న

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి 24 గంటల కరెంటు ఇస్తామని ప్రభుత్వం ప్రకటిస్తున్నా అమలుకావడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు, తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం నేరేడుచర్ల మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం వారు నేరేడుచర్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి విస్తారంగా నాటు వేశారని కానీ త్రీఫేస్ కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎపుడు పోతుందో రైతాంగానికి అర్థం కావడం లేదని, కరెంట్ కోతల గురించి ముందస్తు షెడ్యూల్ ప్రకటించకుండా ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారన్నారు. రైతాంగం రేయింబవళ్లు పొలాల వద్దనే కాపలాగా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కనీసం 12 గంటలైనా త్రీఫేస్ కరెంట్ సరఫరా చేస్తేనే యాసంగి పంట పండుతుందని లేనట్లయితే రైతాంగం తీవ్ర అవస్థలపాలయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి నిధులు కేటాయించాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో పెండింగులో ఉన్న రూ.4వేల కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. స్కాలర్షిప్ బకాయిలు పెండింగులో ఉన్న విడుదల చేయకుండా విద్యారంగం పట్ల విద్యార్థుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులు అభివృద్ధి చెందుతారని విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉండవని అన్నారు. సకాలంలో రావాల్సిన బకాయిలు రాకపోవడంతో సమస్యతో సతమతం అవుతుందన్నారు. కొంతమంది విద్యార్థులు చదువుల్లో




డ్రాప్ అవుతుతన్న పరిస్థితి ఉందన్నారు. విద్యారంగానికి సరిపడా నిధులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.అజయ్, మధు, సుమంత్, గణేష్, ఉదయ్, అనిల్‌రెడ్డి, అరుణ్, శంకర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# భీమలింగం కాలువ పూడిక తీత పనులన పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

*వలిగొండ, ప్రభాతవార్త :*

భీమలింగం కాలువ పూడిక తీత పనులను బిఆర్ఎస్ మండల నాయకులు పరిశీలించారు. గత 20 రోజుల క్రితం ఈ కాలువ దిగువ ప్రాంత రైతులు సాగునీరు రాకపోవడంతో ఎమ్మెల్యేను కలిసి కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క ఆకును తొలగించాలని కోరిన వెంటనే స్పందించిన భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, రెంటు 3హిటాచిలను తన సొంత డబ్బులతో సమకూర్చి పనులను చేయించడం జరుగుతుంది. దాదాపు 15 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా రైతులు, నాయకులు పరిశీలించి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలిగొండ సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీందర్, సర్పంచ్‌లు, సోలిపురం సాగర్‌రెడ్డి, బోడ్డుపల్లి ఉమాకృష్ణ, గుడిసే రాజేశ్వరి, నరసింహ, ఎంపీటీసీ మోటే నరసింహ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఐటిపాముల ప్రభాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవల్లి శాంతికుమార్, గుట్ట డైరెక్టర్లు పోలేపాక భిక్షపతి, ఎక్కుల శ్రీనివాస్, ఏంపీ డైరెక్టర్ పోలేపాక సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు బోడిగే లింగస్వామి, కొంకంట్ల సోమిరెడ్డి, వీరమల్ల బాలేశ్వర్,



మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, బుంగమట్ల సుధాకర్, పల్లెర్ల రామచంద్రు, గంగదారి రఘునందన్, గంధమల్ల బ్రహ్మయ్య, పబ్బు నరసింహ, పోలేపాక శ్రీశైలం, మోటే లింగస్వామి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోపగోని నవీన్, యూత్ పట్టణ అధ్యక్షులు మోహమ్మద్ ఆజాం, అమరేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాలలపై జరుగుతున్న వేధింపులను దాడులను అరికట్టాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

గ్రామం నుండి పట్టణం దాకా అన్ని చోట్ల బాలలపై జరుగుతున్న వేధింపులు, దాడులను అరికట్టే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండవ విడత స్నేహిత కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించారు. వివక్ష సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగ వివక్షత లేకుండా పిల్లలను తలిదండ్రులు పెంచాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని, బాల్య వివాహాలను అరికట్టాలని, బాలల అక్రమ రవాణా, శారీరక, మానసిక వేధింపులు, బాలలతో భిక్షాటన, బాలికల పట్ల వివక్ష, బాలికల పట్ల లైంగిక వేధింపులు లేకుండా చూడాలని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం గ్రామాల్లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రంలో గ్రామసభను నిర్వహించాలని అన్నారు. ఈ కమిటీలు ఎంత చురుగ్గా ఉత్సాహంగా పనిచేస్తే బాలలు అంత మెరుగైన బాల్యాన్ని గడుపుతారని అన్నారు. గత సంవత్సరం మన మండలంలో ఈ కార్యక్రమంపై మొదట జిల్లా కలెక్టర్ అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించారని అన్నారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అందరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల స్పెషల్ ఆఫీసర్ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, మోహన్‌బాబు, సిహెచ్‌.రాజయ్య, అంగన్వాడీ సూపర్వైజర్ విజయ రాణి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# -నేడు మోత్కూరులో ఎమ్మెల్యే పర్యటన

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలో ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు గాదె కిషోర్‌కుమార్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తెలిపారు. శనివారం మోత్కూరులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ .. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పాల్గొని సీసీ రోడ్లకు, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అన్ని రంగాల్లో బాలికలు రాణించాలి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*




అడ్డగూడూరు కస్తూరిబా గాంధీ పాఠశాల నందు 27.01.2023 నుండి 05.02.2023 వరకు వాయిస్ ఆఫ్ ఫర్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 8,9వ తరగతి చదువుతున్న కౌమార దశలో ఉన్న విద్యార్థినులకు బాలిక అవకాశాలు, హక్కులు, సాధికారత కార్యక్రమం 10 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరి రోజుగా 10 రోజుల పాటు వారు నేర్చుకున్న అంశాలను నాటికలు, నృత్య ప్రదర్శనలు, ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాములు జ్యోతి, అయోధ్య, ఎంపీడీవో చంద్రమౌళి, రిటైర్డ్ సీ.ఐ అయోధ్య, సింగిల్ విండో డైరెక్టర్ వై.వీరస్వామి, కే.అంజయ్య, స్పెషల్ ఆఫీసర్ ప్రిన్సిపల్ జే.సరిత, మహిళా ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

# విద్యార్థులు అధ్యాపకులైన వేళ . !

*వలిగొండ, ప్రభాతవార్త :*




స్థానిక శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకుల అవతారం ఎత్తి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాధికారిని చిలుక పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యాన్ని గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణతో విద్యార్థిని, విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు దోహద పడతాయని అన్నారు. రామన్నపేట ఎస్టీవో గంగుల, పురుషోత్తంరెడ్డి, స్థానిక ఎస్సై పెండ్యాల ప్రభాకర్, ఏఎస్ఐ శ్యాంసుందర్‌రెడ్డిలు మాట్లాడుతూ .. విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు నోడల్ ఆఫీసర్‌గా నవ్య, ప్రిన్సిపల్‌గా వెన్నెల, అధ్యాపకులుగా విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌కుమార్, అధ్యాపకులు విక్రంబాబు, సోమశేఖర్, సుందర్, మురళి, భిక్షం, విజయ్,రవి, ఐజాజ్, గోపి, ప్రభాకర్, విజయలక్ష్మి, మృదుల, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన గౌడెల్లి చంద్రకళ, చిక్కుడు తులసమ్మ, ఉద్యమరి రాములమ్మలు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబాలకు ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేసి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూలపల్లి రాధాకృష్ణ, నారం పెద్దలు, తలారి ఆంజనేయులు, భీమరి కుమార్, కూర కనకయ్య, ఉద్యమరి గణేష్, మెరుగు కృష్ణ, మెరుగు ఆంజనేయులు, అత్తి హనుమంతు, ఉడత ముత్యాలు, చిన్నాజు ఓజి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ మార్కెట్ చైర్మన్

**మోత్కూరు, ప్రభాతవార్త :**
మోత్కూరు మున్సిపాలిటీ గాంధీనగర్ కాలనీకు చెందిన మందుల రాములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. తక్షణ సహాయం క్రింద మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు, మరియు కొమ్ము సైదులు, ఎస్సి సెల్ అధ్యక్షులు శనివారం వారి కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మాట్లాడుతూ .. మృతిచెందిన మందుల రాములు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఆర్థిక సహాయంతో పాటు వారి కుటుంబానికి సహాయం అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల పరమేష్, కొమ్ము సైదులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నకిరేకంటి శ్రీను, బాలెంల మధు, కూరెళ్ల ఇంద్రశేఖర్, యూత్ బిఆర్ఎస్ జనరల్ సెక్రటరి కూరళ్ల రమేష్, 12వ వార్డు అధ్యక్షుడు కూరెళ్ల సైదులు, బోడ బాబురావు, కూరెళ్ళ నాగరాజు, కూరెళ్ళ నరేష్, కూరెళ్ళ ప్రభు, మెంట రాజు, కూరెళ్ళ సుధాకర్, కూరెళ్ళ సైదులు, చెడిపెల్లి యాదగిరి, రుద్రపల్లి గణేష్, కిషోర్, శ్రీను, సాయికుమార్, సాగర్, సందీప్, హరీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్మీకి ఎంపికైన యువకులకు సన్మానం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
మండల కేంద్రం నుండి ఆర్మీకి ఎన్నికైన సరస్వతి విద్యాలయం పూర్వ విద్యార్థులు బొంతరాము, లోడి రా జు, నాతి మదన్‌లను శనివారం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య, వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బాలల హక్కులపై స్నేహిత -2 ద్వారా అవగాహన

**-సీడబ్ల్యూసీ మెంబర్ కునగల్ల మల్లేశం**

**గుండాల, ప్రభాతవార్త :**




యాదాద్రి భువనగిరి జిల్లా సీడబ్ల్యూసీ మెంబర్ కునుగళ్ళ మల్లేశం గుండాలలో స్నేహిత -2 ప్రోగ్రాంపై మండల స్థాయిలో ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామ, మండల స్థాయిలో సీపీసీ (చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు) ఏర్పాటు చేయాలని సూచించారు. బాలల హక్కులు, బాల్య వివాహాలు, భ్రూణ హత్యలు, మ్యారేజ్ రిజిస్ట్రేషన్, వివిధ రకాల పిల్లల హక్కుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. గ్రామ స్థాయి సీపీసీ కమిటీలో 15 మంది సభ్యులు ఉండాలన్నారు. చైర్మన్ గ్రామ సర్పంచ్, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ ఉంటారు. అదేవిధంగా ప్రతిగ్రామంలో సోమవారం నుండి విధిగా 2వ విడత స్నేహిత ప్రోగ్రాంను అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాచర్ల శ్రీనివాస్, ఎంపీవో పైళ్ళ జనార్దన్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ (ఎస్ఐసీ కవిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు శమీమ్‌భి, యాకుపాషాభేగం, అంగన్‌వాడీ టీచర్ ఉప్పలమ్మ, స్థానిక ఎంపీటీసీ సుశీల, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, పందుల రేఖ, తూనం రమేష్, ఆశా మేకల కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాం పంటలపై రైతులకు అవగాహన


**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



ఆయిల్‌ఫాం పంటలపై రైతులకు అవగాహన సదస్సు శనివారం తుర్కపల్లి మండలంలోని గంధమల్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, జడ్పీవైస్ చైర్మన్ బిక్కు నాయక్ హాజరై మాట్లాడుతూ .. మండలంలో ఎక్కువగా రైతులు వరి సాగు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ వారు రైతులకు లాభదాయకంగా ఉంటుందని ఉద్దేశ్యంతో ఆయిల్‌పాం పంటలపై సబ్సిడీ ఇస్తుందని అన్నారు. అందరూ రైతులు ఒకే తీరు పంటలు సాగు చేయకుండా వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు వేసుకుని రైతులు అభివృద్ధిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టికల్చర్ అధికారి సైదులు, రైతు సంఘం అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు మాజీ ఎంపీపీ గజం ఉప్పలయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి సాగర్ల పరమేష్, నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు ఏఈవోలు తిరుమలరావు, మైనిక, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**తిప్పర్తి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు తిప్పర్తి మండల కేంద్రంలో మండలంలోని కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె ప్రకాష్ ఆధ్వర్యంలో మండలంలోని కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి,సెంటర్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పల్లె ప్రకాష్ మాట్లాడుతూ నాగం వర్షిత్‌రెడ్డి పేద ప్రజలకు,నిరుపేదలకు తన హాస్పిటల్ ద్వారా ఎంతోమందికి సేవలు అందిస్తూ ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ ముందుండే నాయకుడు అన్నారు. రేపు జరుగబోయే ఎమ్మెల్యే ఎలక్షన్‌లో ప్రజల ఆశీర్వాదం కొరకు ముందుకు వస్తున్న నాయకుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఆయన ఇలాంటి పుట్టిన రోజువేడుకలు మరెన్నో జరుపుకోవాలని,ప్రజాసేవకు ముందటూరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాపకంటి సతీష్,ఆలకుంట్ల కిరణ్,గంటకంపు నందు,గుండె వాసు, నక్క రాము, చెదురుపల్లి సంపత్,గంటకంపు నాగరాజు పాల్గొన్నారు.

# భాష పండితులకు పదోన్నతులు ఇవ్వాలి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



పండిత, పీఈటీల రాష్ట్ర ఐక్య వేదిక ఆదేశానుసారం మోత్కూరు, గూండాల, ఆత్మకూరు, అడ్డగూడూరు మండలాల తెలుగు,హిందీ పండిత ఉపాధ్యాయులు రాజ్యాంగ ప్రధాత బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి శనివారం వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందిగట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ .. అన్ని సబ్జెక్టులలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనున్నట్లే పండితులకు కూడా ప్రమోషన్లు కల్పించాలని ఆయన కోరారు. కోర్టు కేసు సాకును చేసి పండిత పదోన్నతులు ఆపడం వల్లన పండితుల మనోభావాలు దెబ్బతింటున్నాయని, ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం కేసిఆర్ పండితులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీటీ రాష్ట్ర కార్యదర్శులు గుమిడెల్లి వెంకన్న, దర్శనం వెంకన్న, ఐక్యవేదిక బాధ్యులు తొర్ర ఉప్పలయ్య, నిజాం, శ్రీధర్, సైదులు, రాజేశ్వరి, శ్రీనివాసు, షకీల్, సతీష్, వషీంమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, ప్రభాతవార్త :**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పాతబస్టాండ్ ప్రాంతంలో నివాసం ఉంటున్న మిర్యాల అయోధ్య ఇటీవల మృతిచెందగా దశదిన ఖర్చుల నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బియ్యాన్ని, ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగుల రాములు, పోచం కన్నయ్య, పోచం భిక్షపతి, జిల్లా రవీందర్, రేగోటి పాండు, పోచం లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతుల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



మండలంలోని కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు మండల బిజెపి అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే తమ లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుదగాని శ్రీహరి, కందుల సంతోష్, ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు కట్టా రమేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాలిక పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**




బాలికల పరిరక్షణ కార్యక్రమం స్నేహితపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులకు సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం, మండల అభివృద్ధి అధికారి యాదగిరి, ఎంపీవో పద్మవతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**చింతపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

విద్యుత్ కోతలు, ఓల్టేజి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ ఆధ్వర్యంలో మండల విద్యుత్ అధికారికి, డిప్యూటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ చింతపల్లి మండలంలో తరచూ విద్యుత్ కోతలు, అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు, వినియోగదారులు, ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ ఉందే తప్ప క్షేత్ర స్థాయిలో మాత్రం గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, అప్పులు చేసి సాగుచేసిన పంటలకు విద్యుత్ శాపంగా మారడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. విద్యాసంవత్సరం ముగుస్తుండటంతో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో రాత్రి సమయాలలో మండలంలోని పలుగ్రామాలో విద్యుత్ లేకపోవడంతో విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేని పరిస్థితి నెలకొందని అన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయితుందని, గ్రామాల్లో మండల కేంద్రంలో నిరంతరం విద్యుత్ అందించేందుకు, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో భారతీయ జనతాపార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతాయమని హెచ్చరించారు. ఈ




కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుర్మపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, వేన్నం శేఖర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ యాదవ్, కుందేళ్ల చెన్నయ్య, బూత్ అధ్యక్షులు మోరా వెంకటరమణ, జక్కుల రమేష్ ,నేతల్ల ఆంజనేయులు, సాయి యాదవ్, అంజిగౌడ్, గడ్డి సైదులు, పిల్లి రమేష్ యాదవ్, శివర్ల నగేష్, శ్రీశైలం, ఎంట్ల పర్వతాలు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహిసాసురమర్ధిని అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



మండలకేంద్రంలో శ్రీశ్రీశ్రీమహిసాసురవర్ధిని, కనకదుర్గ, ముత్యాలమ్మఅమ్మవారి, ఆకాలమ్మ అమ్మవార్ల విగ్రహ పున: ప్రతిష్ట మహోత్సవానికి మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు బాస్కర్‌రావు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలిన శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలాజి ఆనయక్, జెడ్‌పిటిసి కుర్ర సేవ్య, సర్పంచ్ కొత్త మర్రెడ్డి, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కూరాకుల చిన రామయ్య, ఎంపిటిసి పేర్ల లింగయ్య, ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను, ఏఎంసి డైరెక్టర్ పోలు నాగార్జున, తినంశెట్టి కోటేశ్వర్‌రావు, కూరాకుల గోపినాథ, బండి వెంకటేశ్వర్లు, వివిద గ్రామాల సర్పంచులు , ఎంపిటిసిలు , తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### ప్రజాసంఘాల పోరాటవేదిక

**తిప్పర్తి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు ,ఇండ్ల స్థలాలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మన్నెం భిక్షం , కెవిపిఎస్ మండల కార్యదర్శి గంటెకంపు రమణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కరికి కూడా ఇల్లుకాని, ఇండ్ల స్థలం కాని ఇవ్వకుండా మాటలతో కాలయాపన చేస్తోందని ఆరోపించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించకుండా పంపిణి చేయకుండా వదిలివేయడంతో శిథిలావస్థకు చేరి అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారాయని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణమే మౌలిక సదుపాయాలకోసం నిధులు కేటాయించి, అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తిచేసి అర్హులకు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్న పేదలకు ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120గజాల చొప్పున పంపిని చేసి ,ఇండ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని



డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు ,ఇండ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహకారం అందించాలని కోరుతూ ఈ నెల 9న ఇందిరాపార్కు వ్దద జరగనున్న మహాదర్నాకు ఇల్లులేని పేదలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గండమళ్ల రాములు, మండల కమిటి సభ్యులులకిటి లింగయ్య, శరత్, కన్నెబోయిన సైదులు, యాదమ్మ, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త:**



అర్హులైన పేదలకు, డబుల్‌బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర శంకర్‌నాయక్, కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజాసంఘాల నాయకులతో కలిసి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మండలంలోని రాజావరం, కొంపెల్లి గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు భూమిని కొన్నారని, దశాబ్దాలు గడిచిన అ భూమిని పేదలకు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు కావస్తున్నా సీఎం కేసీఅర్ పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఅర్ నిరుపేదలను గుర్తించి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జటావత్ రవినాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమావత్ నరేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 4:**

అర్హులైన పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కూన్‌రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హాలియా మున్సిపాలిటీ మేనేజర్ రఫీకి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హాలియా పరిధిలో గత 20 సంవత్సరాల క్రితం పేదల నివాసాల కోసం ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు భూమిని కొనుగోలు చేసి ప్రతి ఎన్నికల ముందు పంపిణీ చేస్తామని అరాటం మాత్రేమ చేశారు కానీ అచరణ మరిచారని అవేదన వ్యక్తం చేశారు. హాలియా మున్సిపాలిటీ పరిధిలో పేదలు సొంత ఇళ్లు లేక పెరిగిన అద్దెలతో సంపాదనలో సగం అద్దెలు కట్టడానికి సరిపోతుందని పస్తులతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. హాలియాలో 48వ సర్వే నెంబర్‌లో నివాసం ఉంటున్న వందలాది మంది పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు ఇచ్చి



రోడ్డు, డ్రైనేజీ, కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పొదిల వెంకన్న, కారంపూడి ధనమ్మ, అన్నెపాక శ్రీనివాస్, అనుముల అంజి, ఎస్.కె. జానీ, అంజనేయులు, సైదమ్మ, కాశమ్మ, వాసు, ఈదయ్య, శ్రీనయ్య, లక్ష్మమ్మ, వెంకటేశ్వర్లు, లింగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 5లక్షల ప్రమాదభీమా చెక్కు అందజేత

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 4:**



గత సంవత్సరం అగస్తు 27వ తేదీన సాగర్ ఎడమ కాల్వలో కాలుజారి పడి మృతి చెందిన పశుసంవర్ధక సేవల అంబులెన్స్ డ్రైవర్ రాచూరి గిరిబాబు కుటుంబ సభ్యులకు ఇఎమ్అర్ఐ నుంచి 5లక్షల ప్రమాదభీమా చెక్కును శనివారం అందజేశారు. గిరిబాబు ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పని చేసే సంస్థ ఈఎమ్అర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ నుంచి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రొగ్రాం మేనేజర్ ఎమ్.నజీర్‌లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోఅర్డినేటర్స్ ఎమ్‌డీ రహీం, ఎమ్‌డీ మహబూబ్, ఎస్.కె. గౌస్‌పాషా, సునీల్‌కుమార్, జానారెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు శివాలయం అభివృద్దికి విరాళం అందజేత

**హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 4:**

అనుముల మండలం పేరూరు గ్రామంలోని అత్యంత పురాతనమైన శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి దేవాలయం అధునిక నూతన నిర్మాణం కోసం మహాభక్తుడు గుండా సువర్ణ జ్ఞాపకార్థం గుండా లచ్చయ్య, కుమార్తెలు లావణ్య శ్రీనివాస్, సునీత వేణుగోపాల్‌లు 2లక్షల విరాళాన్ని శనివారం అందజేశారు. ఈసందర్భంగా కమిటీ నిర్వహకులు వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ రాయనబోయిన రామలింగయ్యయాదవ్, చంద్రు భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధుల నివారణ పట్ల ముందస్తు టీకాలు వేయించాలి

మిర్యాలగూడ రూరల్,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి సీజనల్‌గా సోకే వ్యాధుల నివారణ కొరకు ముందస్తు టీకాలు వేయించుకోవాలని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం అలగడపలో పాడి పశువులకు ఏరాృటు చేసిన పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవితో కలిసి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ దుర్గారమాదేవి మాటాడుతూ ఉచిత గర్భకోశవ్యాధి నివారణకు పశువైద్యశాఖ నిర్వహిసున్న ఆరోగ్య శిబిరాలో బ్రూసెలవ్యాధి నివారణకు టీకాల కార్యక్రమంలో భాగంగా అలగడపలో 23 దూడలకు నట్టల నివారణ మందులు, 53 పశువులకు చికిత్స చేయడంతో పాటు 4-8 నెలలు నల్లజాతి, తెల్లజాతి టీకాలు వేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపిరెడ్డి, జెవిఓ జానిపాషా, సిబ్బంది నారాయణ, మహిబూబ్, హరి, వెంకటేశ్వర్లు , నాగరాజు, కాంతమ్మ, విజయ పాల్గొన్నారు.

## ఫీల్డ్ అస్టెంట్ల సమస్యలనుపరిష్కరించాలి



మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో పథక నిర్వహణలో కీలకభూమిక పోషిస్తున్న ఫీల్డ్‌అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు అంకెపాక జనార్ధన్ అన్నారు. శనివారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకున్నప్పటికీ సరైన జాబ్‌చాట్ లేకపోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం సవరించిన ఉపాధి హామీ పథకం నిర్వహణ విధానంలో చేసిన మార్పులతో పనిభారం పెరిగిందన్నారు. అనంతరం టిఆర్‌ఎస్‌కెవి రాష్ట్ర కమిటీ సభ్యులు చిట్యాల సతీష్‌కుమార్ అధ్యర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్ల నియోజకవర్గస్థాయి కమిటీని ఏగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా శివనేని అంజనేయులు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీ(మాడుగులపల్లి), ప్రధానకార్యదర్శిగా షేక్ ఫక్రుబాబా(అడవిదేవులపల్లి), కోశాధికారిగా ధానావత్ రవీందర్(దామరచర్ల), సహాయ ప్రధానకార్యదర్శిగా బి.సుధాకర్(వేములపల్లి)లను ఎన్నుకున్నారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావును కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల అధ్యక్షుడు మైనయ్య, ప్రధానకార్యదర్శి కుక్కల అంజనేయులు, రేణుక, ఈశ్వరి, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మల్లేష్‌యాదవ్ ఎంపిక



మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం పచారిగడ్డ కు చెందిన చిర్ర మల్లేష్‌యాదవ్ ఈనెల 5 నుండి 9 వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి జిల్లాలో జరిగే 44వ జాతీయస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు.. అలాగా 2022 సంవత్సరంలో స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా పంజాబ్ రాష్ట్రంలోని పాటియాల ద్వారా సాఫ్ట్‌బాల్ క్రీడలో ఎన్‌ఐఎస్ పట్టా పొందాడు. మల్లేష్‌యాదవ్‌ను ఇండియా కోచ్ డాక్టర్ కె.కృష్ణ, మిర్యాలగూడ మండల వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, ఎంపిటిసి పాశం హైమావతి, మండలంలోని జేత్యాతండా సర్పంచ్ పాశం నర్సింహారెడ్డి తదితరులు అభినందించారు.

# ఆర్థిక సహాయం అందజేత

నల్లగొండ అర్బన్,4ఫిబ్రవరి, ప్రభాతవార్త:



నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామానికి చెందిన బక్కతోల రాములమ్మ అనారోగ్యంతో మరణించగా,బిఆర్‌ఎస్ టౌన్ ప్రెసిడెంట్ , ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ శనివారం రాములమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి,10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బక్కతోల మారయ్య,మంగయ్య, పాపయ్య, అశోక్,లక్ష్మమ్మ ,కృష్ణయ్య తదితరులు ఉన్నారు. .

## వారబంది పద్ధతిలో నీటి విడుదల ఎత్తి వేయాలి

-కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నర్సిరెడ్డి



మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలో ఆయకట్టు రైతులకు వారబంది పద్ధతిలో నీటి విడుదల ఎత్తి వేయాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏరాృటు చేసిన సమావేశంలో ఆయన మాటాడుతూ వారబంది విధానంలో నీటి విడుదల వల్ల ఆయకట్టు చివరి భూములకు నీరందక పంట పొలాలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా వారబంది పద్ధతిని ఎత్తివేసి సాధారణ పద్ధతిలో నీటి విడుదల కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, నాయకులు కాంతారెడ్డి, బసవయ్యగౌడ్, ఓంప్రకాష్, నర్సింహారెడ్డి , తలకొప్పుల సైదులుమాదిగ, సలీం, చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి అర్థిక సహాయం పెంచాలి



త్రిపురారం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే ఇస్తామన్న 3లక్షల ఆర్థిక సహాయాన్ని 5లక్షలకు పెంచాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇండ్ల నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలంటూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇస్తామన్న హామీని విస్మరించిందని, ప్రస్తుతం ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయం సరిపోదన్నారు. అనంతరం తహశీల్దార్ కెసి ప్రమీలకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కొప్పు వెంకన్న, నాయకులు గుగుల ఇద్దయ్య, రామచంద్రు, అంజయ్య, వెంకన్న, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు దైద జానకమ్మ, కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, నాగమణి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

హాలియా, ప్రభాతవార్త ఫిబ్రవరి 4:



హాలియా మున్సిపాలిటీలోని లక్ష్య ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రపతిగా రోహిత్, ప్రధానమంత్రిగా రిత్విక్, ముఖ్యమంత్రిగా అక్షయ్‌కుమార్, విద్యాశాఖమంత్రిగా శృతి, ఎంపీగా సాయిచేతన్, కలెక్టర్‌గా హిన, ఐపీఎస్ అధికారిగా జస్వంత్, ఏఎస్పీగా అంజి, ఎమ్మెల్యేగా హేమంత్‌రెడ్డి, ఆర్డిఓగా సాత్విక్, డీఈవోగా హరిచరన్, ఎంఈవోగా స్ఫూర్తి, ప్రిన్సిపాల్ మణికంఠ, పాఠశాల డైరెక్టర్లుగా మేఘన, అక్షయ, పాఠశాల చైర్మన్‌గా లోకేష్, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు సర్వనేని సతీష్, నాగెండ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిపై మెంటల్ హెల్త్ యాక్ట్ కేసు నమోదు

తిప్పర్తి:4ఫిబ్రవరి, ప్రభాతవార్త:

తిప్పర్తి మండలంలోని వెంటాద్రిపాలెం గ్రామానికి చెందిన రెడమల్ల వెంకటరెడ్డి (30) అనే వ్యక్తిపై పోలీసులు మెంటల్ హెల్త్ యాక్ట్ కేసు నమోదు చేశారు. వెంకటరెడ్డి గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేక కుటుంబ సభ్యులు, గ్రామస్తులపై దాడులకు పాల్పడుతున్నాడని, చికిత్స నిమిత్తం ఎర్రగడ్డ హాస్పిటల్‌కు పంపించారని వెంకటరెడ్డి తండ్రి రెడమల్ల రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో వెంకటరెడ్డిపై మెంటల్ హెల్త్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# తండ్రిని గాయపరిచిన కొడుకు

తిప్పర్తి:4ఫిబ్రవరి, ప్రభాతవార్త:

తిప్పర్తి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన తండు నరసింహ(39) అనే వ్యక్తి తన తండ్రి మార్కొండయతో గల కుటుంబ కలహాల కారణంగా గత నెల 10వ తారీఖున పారతో తండ్రిని గాయపరిచాడు. ఈ సంఘటనలో మార్కొండేయ తలకు తీవ్ర గాయాలు కాగా మార్కొండేయ భార్య తండు భాగ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో తండు నరసింహపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు ఆదేశాను సారం 14రోజులు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు

## యేకుల సురేష్‌ను సన్మానించిన వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు

కొండమల్లేపల్లి,4ఫిబ్రవరి,ప్రభాతవార్త:



మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైన యేకుల సురేష్‌ను కొండమల్లేపల్లి పట్టణంలో మండల వైస్ ఎంపిపి కాసార్ల వెంకటేశ్వర్లు ఇతర నాయకులతో కలిసి శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం పరితపించేవారిని ఇలాంటి పదవులకు ఎన్నిక చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో సురేష్‌కు ఇంకా బాధ్యత పెరిగిందని అన్నారు. యేకుల సురేష్ మాట్లాడుతూ సమాజంలోని మాలలతో పాటు అన్ని కులాల ప్రజలు రాజకీయంగా ,ఆర్థికంగా అన్ని రంగాలలో చైతన్యతతో అభివృద్ధి చెందేందుకు అందరిని కలుపుకుని తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న అడిషర్లపల్లి ఉప సర్పంచ్ మంగ్యానాయక్,ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఖదీర్,కాంగ్రెస్ యువజన నాయకులు మహేందర్, సేవానాయక్, కార్తీక్, రవినాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# పాతగుట్టలో ఘనంగా రథోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి క్షేత్రం పాతగుట్టలో బ్రహ్మోత్స వాల కార్మక్రమంలో భాగంగా శనివారం రాత్రి రథోత్స వ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఉదయం ఆలయంలో నిత్యారాధనలు అనంతరం పారాయనీకులచే చతుర్వేద పారాయణములు, నిత్య హవనములు, మూలమంత్ర, మూర్తి మంత్ర, జపములు శ్రీలక్ష్మీ అష్టోత్తర నామ జపములు జరిగాయి. అనంతరం శ్రీ స్వామివారికి అమ్మవారాల కళ్యాణ ఉత్స వమూర్తులను అలకరించి గరుడ వాహన సేవలో అత్యంత వైభవంగా ఊరేంగిపు సేవ ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధాన అర్చకులు, యజ్ఞాచార్చులు, అర్చక బృంద, వేద పండితులు, పారాయనీకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహమూర్తి, ఇన్చార్జి ఈవో రామకృష్ణారావు, డీఈఓ దోర్బల భాస్కరశర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబుర తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం రథంగ హోమం, రథబలి ఇతర వేడుకలు ఆగమ శాస్త్ర ప్రకారం జరిగాయి. సర్వాంగ సుందరంగా రంగురంగుల పుష్పాలతో అలకంరించిన రథంపై ఉత్స వమూర్తులను వేంచేపు చేసి భక్తులు మంగళహారతులతో నామ సంకీర్తనలతో అంగరంగ వైభవంగా భక్తకోటిని అనుగ్రహించుటకు తిరువీధులలో ఊరేగింపు సేవ నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 53 మందికి జరిమానా

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనం నడుపుతూ యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన 53 మంది వ్యక్తులకు లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం ఆలేరు జెఎఫ్‌సీఎం కోర్టు జరిమానాలు విధించినట్లు యాదగిరిగుట్ల ట్రాఫిక్ సిఐ శివశంకర్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. 53 ముందికి కేవలం రూ.2వేలు జరిమానా, జరిమాన మొత్తం రూ.1,06,000 వీటిలో టూవిలర్ వాహనలు 21, ఫోర్ విలార్ వాహనలు 32 ఉన్నాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినప్పుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించారు.

# సాయం అందించిన బీర్ల ఐలయ్య

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బిరు సుశీల ఇటీవల మృతి చెందగా కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బీర్ల ఐలయ్య ఆర్ధిక సహకారంతో 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరేని నవీన్‌కుమార్, బిరు లవన్, బ్రహ్మచారి, శ్రీరాములు, ప్రశాంత్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా స్వపరిపాలన దినోత్స వం జరుపుకున్నారు. ఈ సమావేశంలో విద్యార్ధులను ఉద్దేశించి బుస్సా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని గొప్ప పదవులు చేపట్టి దేశానికి సేవ చేయాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు పి.రాంప్రసాద్, ఉపాధ్యాయులు టి.శ్రీహరి, జి.రవళి, ఆర్.భావిక, ఆర్.శ్యాంసుందర్ పాల్గొన్నారు. విద్యార్ధుల నుండి కలెక్టర్‌గా ప్రశాంత్ డీఈఓగ జీ.స్పందన, ఎంఈఓగా కె.శ్రీకర్, హెచ్.ఎంగా, బి.సంజన వ్యవహరించారు. వేషధారణతో విద్యార్ధులు ఉపాధ్యాయులుగా చక్కటి బోధన చేశారు.

# కార్పెట్ బహూకరించిన సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి



రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం దూది వెంకటాపురం రెండవ అంగన్వాడీ కేంద్రంకు సర్పంచ్ వస్పరి ధనలక్ష్మి విష్ణు పిల్లలకి కార్పెట్ బహుకరించారు. స్కూల్‌ల్లో అన్నప్రాసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూపబాబు, సెక్రెటరీ కె.చక్రధర్, అంగన్వాడీ టీచర్ వసంత, హెల్పర్ అరుణ, ఆశ, స్వరూప, తల్లులు అందరూ పాల్గొన్ని అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# స్వాతంత్ర సమరయోధుడు జనార్దన్‌రెడ్డికి డిసిసిబి చైర్మన్ గొంగిడి నివాళులు



రాజాపేట ప్రభాతవార్త:

ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకన వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం రాజాపేట మండలం రేణిగుంట గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు మాజీ సర్పంచ్, ఇటీవల కేంద్ర ప్రభుత్వంచే స్వాతంత్ర సమరయోధుని అవార్డు గ్రహీత చింతలపూడి జనార్ధన్‌రెడ్డి(100 సంవత్స రాలు), రేణిగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన చింతలపూడి భాస్కర్‌రెడ్డి, తండ్రి అనారోగ్యంత మరణించగా పార్ధివదేమానికి పూలమాలతో నివాళులర్పించి వారి ఆత్మ శాతంఇ చేకూరాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండలం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట అంగన్వాడీ కేంద్రంలో సామూహిక ప్రతిజ్ఞ

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట-1 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం వీహెచ్‌ఎస్‌ఎన్‌డి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి నిర్మూలనపై తల్లుల చేత ప్రతిజ్ఞ చేయించి కుష్టు వ్యాధి నిర్మూలనపై ఏఎన్‌ఎం అనిత అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా వచ్చినటువంటి తల్లులతో వ్యాధి నిరోధక టీకాలు గర్భినీలు తీసుకోవాలసిన జాగ్రత్తలు ఐరన్ ట్యాబ్లెట్లు, ఏఎన్‌సీ చెకప్స్, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలగురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ కృష్ణలీల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడలో సీసీ రోడ్డు రద్దుపై ఆందోళన

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలోని దళితవాడలో సిసి రోడ్డు ఏర్పాటు రద్దు చేశారని ఆరోపిస్తూ శనివారం ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్ మాట్లాడుతూ.. గ్రామానికి రూ.25లక్షలు మంజూరి పథకంలో దళితవాడలో సీసీ రోడ్డు ఏర్పాటు చేసేందుకు ఇసుక, కంకర గతంలో డంపింగ్ చేశారని, తిరిగి వాటిని వేరే ప్రాంతానికి తరలిస్తుండగా దళితులు ప్రశ్నించగా సిసి రోడ్డు రద్దు అయిందని వేరేచోట నిర్మిస్తున్నట్లు చెప్పినట్లు నరేష్ తెలిపారు. దళితవాడలో సిసిరోడ్డు ఏర్పాటు చేయకపోతే ఆందోళన ఉధృతం చేయనున్నట్లు హెచ్చరించారు.

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న రాచకొండ జాయింట్ కమిషనర్


యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి వారిని శనివారం రాచకొండ జాయింట్ కమిషనర్ సత్యనారాయణ కుటుంబ సభ్యులతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం అర్చక స్వాములు వేద ఆశీర్వచనాలు చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# రైతుల రుణమాఫీ చేయాలి

నూతనకల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



గత ఎన్నికల ముందు అధికార బీఆర్ఎస్ ఏకకాలంలోనే మాఫీ హామీలలో బాగంగా రైతుల రుణమాఫీ ఏకకాలంలోనే మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జటంగి గణేష్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమలు చేయలేని హామీలను ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికలోట్ల తగిన బుద్ది ప్రజలు చేప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మారెడ్డి, మహేష్‌రెడ్డి, పగిళ్ల ఉపేందర్, గంగయ్య, సాయిబాను, ఉప్పల శ్రీను, వినోద్, ఏక స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఇరుముడి మహోత్సవం

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల ఇరుముడి మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. 41 రోజు దీక్ష పూర్తి చేసుకుని స్వాములు పెనుగంచిపోలు లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి మందిరానికి చేరుకొని కళ్యాణ మహోత్సవం అనంతరం ఇరుముడి అమ్మవారికి చెల్లిస్తారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ నెమ్మాది బిక్షం, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి స్వామికి ఎంపీపీ పూలమాలలు వేసి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బీజీగా గోపిస్వామి, సురభి సైదులుస్వామి, కామల్ల లింగయ్యస్వామి, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, చీదెళ్ల



గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కీర్తి వెంకటరాజ్, గంగారపు శ్రీను, సత్యనారాయణ, నీలాల సతీష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు కీర్తి ఎలమంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లనుంది



అర్వపల్లి, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయం బావితరాలకు గొప్ప ఆధ్యాత్మిక దేవాలయంగా విరజిల్లతొందని తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస్ మంగాపురం దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ బాలాజీ శర్మ అన్నారు. శనివారం ఆయన క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర వ్యవస్థాపకులు కాకులరాపు జనార్ధన్‌రెడ్డి, మిల వాసుదేవ్, అనంతుల ప్రభాకర్, గణపురం నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు మొండి చెయ్యి: పెరపు రాములు

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 3, (ప్రభాతవార్త):
కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో వ్యతిరేక వైఖరి మరోసారి ప్రదర్శించిందని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు, యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన రూ.45 లక్షల కోట్ల బడ్జెట్లో బీసీలకు కేవలం రూ. 2000ల కోట్లు నామమాత్రమే కేటాయించి దేశంలోని 70 కోట్ల మంది బీసీలకు కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన ఆరోపించారు. 74 సంవత్సరాలుగా బీసీలకు బడ్జెట్లో అన్యాయం జరుగుతూనే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 6 వేల బీసీ కులాలను ఆదుకునేలా లక్ష కోట్ల బడ్జెట్లు బీసీలకు కేటాయించాలని



ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు పెరపు సిద్దులు, మాజీ పల్లె ఉప్పలయ్యగౌడ్, మంతపురి మాజీ సర్పంచ్ పల్లె శ్రీనివాస్‌గౌడ్, పల్లె అమృతంగౌడ్, పల్లె రాజులు, పల్లె సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ



ఆలేరుటౌన్, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త):
ఆలేరు పట్టణ కేంద్రంలో 11వ వార్డు, 10 వార్డులో దెయ్యాల బుచ్చమ్మ , ముత్యాల అండాలు, ముక్కిడి శ్రీనివాస్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బీర్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో మృతుల కుటుంబాలకు శనివారం బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సింగల్ విండో డైరెక్టర్ కట్టేగోముల సాగర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎండి జానుద్దీన్, మల్లెల శ్రీకాంత్, అంగిడి ఆంజనేయులు, ఎండీ మక్బుద్, రాపోలు విక్రమ్, జల్లి నాగరాజు, ఎండీ జావిద్, ఎండి బాబా, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోపించాలి

ఎంపీపీ గుండగాని కవితరాములుగౌడ్

తుంగతుర్తి, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త): విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలక ఎదగాలని ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మేరి మదర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక, పట్టుదలతో చదివి అనుకున్న మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో




పాఠశాల ప్రిన్సిపల్ మేరి విజ్జి, మేనేజర్ ఆలేసియా, రిన్ని పాఠశాల తల్లిదండ్రులు కమిటీ అధ్యక్షులు గుజ్జ వేణు, ఉపాధ్యక్షులు బొనగిరి సోమన్న, ప్రధాన కార్యదర్శి కొండగడుపుల ఎల్లయ్య, ఒరుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు లింగమూర్తి, సతీష్, నాగరాజు, సౌమ్య, అనితతో పాటు తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్య తీసుకోవాలి

రామన్నపేట, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త
మోత్కూరు మున్సిపల్ చైర్మన్ భర్తపై వార్తా కథనం రాసాడని మోత్కూరు మండల నవతెలంగాణ రిపోర్టర్ యాదగిరిపై దాడి చేసిన వారిపై, చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోవాలని, యాదగిరిపై పెట్టిన తప్పుడు కేసు ఎత్తేసి, అతని ఇంటిపైకి దాడికి ప్రేరేపించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ ఆఫ్ రామన్నపేట అధ్యక్షులు ఏటెల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రెస్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో శనివారం స్థానిక సిఐ,ఎస్ఐ లకు వినతిపత్రం అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 1న మున్సిపల్ చైర్మన్ భర్త వర్సెస్ క్రైన్సిలర్ అనే వార్తా కథనం నవ తెలంగాణ పత్రికలో రావడంతో కక్ష్యసాధింపు చర్యగా యాదగిరిపై,ఆయన ఇంటిపై నలుగురు వ్యక్తులు దాడిచేసి అతనిపై హత్యాయత్నానికి పాల్పడడం సరికాదన్నారు.ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు.యాదగిరి కుటుంబసభ్యులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వార్తా కథనాలు రాస్తే దాడులకు పాల్పడడం ఏందని ఇలా ఎంతమందిపై దాడులు చేస్తారని ఆయన ప్రశ్నించారు.దాడి చేయడమే కాక అతనిపై ఎస్సి,ఎస్టి తప్పుడు కేసు పెట్టడం ఇంకా దారుణంగా ఉందన్నారు.పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి



దోషులను కఠినంగా శిక్షించాలని,జర్నలిస్టు యాదగిరికి, కుటుంబానికి న్యాయం చేకూర్చి, భద్రత కల్పించాలని ఆయన కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో ప్రెస్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఉపాధ్యక్షులు ఎండి తకియొద్దీన్, ప్రధాన కార్యదర్శి బూరుగు వెంకటేశం, సహాయ కార్యదర్శి శివరాత్రి రమేష్, కోశాధికారి బోయపల్లి యాదయ్య,కార్యవర్గ సభ్యులు బైరబోయిన రమేష్,కనతాల శశిదర్‌రెడ్డి,ఎండి గౌస్,అప్పం చెన్నకేశవ, హర్షద్ బేగ్ పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు అరెస్ట్

ఆలేరుటౌన్, ఫిబ్రవరి 4,
(ప్రభాతవార్త):



బడ్జెట్‌లో విద్యకు 30శాతం కేటాయించాలని వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ప్రగతి భవన్ ముట్టడి పిలుపులో భాగంగా ఆలేరు పట్టణంలో డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎలుగల శివ చెన్న రాజేష్ కాసుల నరేష్ ఉన్నారు.

# నేడు నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త).
నేడు నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రారంభిస్తారని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11.30గంటలకు ధర్మారం మండలంలోని నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జిజ కం జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం ఉంటుందని,

# రక్తదానం చేసిన వికలాంగుడు

- పలువురి అభినందనలు

ముత్తారం, (ప్రభాతవార్త).
సహాయ చారిటబుల్ ట్రస్ట్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని వారి సంయుక్త ఆధ్వర్యంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముత్తారం మండలంలం సీతంపల్లికి చెందిన వార్డు సభ్యుడు, దివ్యాంగుడు మామిడి సంపత్ కుమార్ శనివారం రక్తదానం చేశారు. వికలాందుగు అయినప్పటికీ మామిడి సంపత్ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంథని ఆర్డీఓ కె.వీరబ్రహ్మచారి మామిడి సంపత్‌ను అభినందిస్తూ బ్లెడ్ డోనోర్‌గా పత్రాన్ని అందించారు. మామిడి సంపత్‌ను ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్న వారికి కోసం ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుమార్, బుద్ధార్తి సతీష్, బొడ్డు సతీష్, కొమురోజు సురేష్, ఐతు దేవిడ్, కంది రవి, వేణు తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**- జడ్పీటీసీ నాగం కుమార్**

**చందుర్తి, ప్రభాతవార్త :**

మారుమూల గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని, గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం జిల్లా పరిషత్ నిధులు 1,50,000తో బోర్ మోటార్ ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్యతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో అన్ని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు.



విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాపరిషత్ ద్వారా బోరు మోటార్ వేయడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలను దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నరేష్, నాయ కులు దేవస్వామి, బత్తుల కమలా కర్, లింగాల మల్లయ్య, గుడిసె రమేష్, ప్రధానో పాధ్యాయులు చంద్రశేఖర రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్**

**చందుర్తి, ప్రభాతవార్త :**



రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని బిజెపి పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ అన్నారు. చందుర్తి మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఆశిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ పాలక్, పఠాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. పార్టీ కార్యక్రమాలు, విధివిధానాల మీద చర్చించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష , మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి, నాయకులు పెరుక గంగరాజు, లోకోజు సతీష్, మొకిలే విజేందర్, గడికొప్పుల జీవన్, చింతకుంట సాగర్, మెంగని రాజేందర్, లోలపు శేఖర్, మహేందర్‌రెడ్డి, వంకాయల కార్తీక్, అంబాల శ్రీకాంత్, ఐతం వంశీ, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన అలవాట్లపై చిత్రలేఖన పోటీ

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం మర్రిగడ్డ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలనందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు ఆరోగ్యకరమైన అలవాట్లపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సంపతి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవన విధానానికి గురించి అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ బాల్యదశ నుంచే మంచి అలవాట్లను పాటిస్తూ, కుటుంబ సభ్యులు ఆచరించే విధంగా చూడాలన్నారు. బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ధూమపానం, మద్యపానం వంటి అనారోగ్య అలవాట్ల నుంచి ప్రజలు దూరం ఉండేట్లు చైతన్యం చేయాలన్నారు. అదేవిధంగా ప్రకృతిలోని గాలి, నీరు, నేల వంటి వనరులను కాలుష్యం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అప్పుడే మనము, మన చుట్టుపక్కల ప్రజలు ఎలాంటి అనారోగ్య సమస్యల బారినపడకుండా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అఖిల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ రేషన్ బియ్యం అక్రమ దందాను అరికట్టాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండలంలోని కొంతమంది రేషన్ డీలర్లు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని లబ్దిదారులకు డబ్బులు ఎరచూపి లబ్దిదారుల కుటుంబ సభ్యుల ఫింగర్ ప్రింట్ పెట్టించి వారికి వచ్చే ప్రభుత్వ రేషన్ బియ్యానికి కిలోకు సుమారు పది రూపాయల చొప్పున ధర నిర్ణయించి లబ్ధిదారుడికి బియ్యానికి బదులుగా డబ్బులు ఇచ్చి అట్టి బియ్యాన్ని పలువురు రేషన్ డీలర్లు అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఐదవ తేదీ నుండి ప్రజాపంపిణీ వ్యవస్థ మొదలు కానున్నందున రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు దిగితే ప్రమాదమే

**బీటీ వేశారు... మట్టి మరిచారు**

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండలంలోని వెలిమినేడు - గుండ్రాంపల్లి గ్రామాల మధ్యన జాతీయ రహదారి 65పై ఇటీవల గుత్తేదారు సంస్థ రహదారికి బీటీ పునరుద్ధరణ పనులు చేపట్టారు. జాతీయ రహదారి పాత తారుపై కొత్తగా బీటీ వేశారు. దీంతో గతంలో కన్నా రహదారి ఎత్తు పెరిగింది. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు కిందకు దిగాలంటే ఎత్తు ఉండడంతో అదుపు తప్పి పడే ప్రమాదం ఉంది. దీంతో ద్విచక్రవాహన చోదకులు పక్కకు దిగాలంటే జంకుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి రహదారి అంచుల వెంట మట్టితో చదును చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

# సెస్ పట్టణ ప్రాతినిధ్య సభ్యుల ఎన్నిక

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**



ముస్తాబాద్ పట్టణ సెస్ ప్రాతినిధ్య సభ్యులుగా మిరుదొడ్డి శేరయ్య, శ్యాగ దేవయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల సుమతి, ఉపసర్పంచ్ వేముల రవీందర్‌గౌడ్‌లతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నవారు తాజా మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరయ్య, దేవయ్యలు తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# బిజెపి మండల ఉపాధ్యక్షులుగా కార్తీక్

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల బిజెపి పార్టీ ఉపాధ్యక్షులుగా కిష్టంపేటకు చెందిన వంకాయల కార్తీక్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు. తమ నియామకానికి కృషిచేసిన బిజెపి మండల అధ్యక్షులు రాకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చందుర్తిలో శనివారం జరిగిన సమావేశంలో ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో వేములవాడ పాలక్ పఠాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్, నాయకులు విజేందర్, శ్రీకాంత్, లింగారావ్, సతీష్, జీవన్, శేఖర్, మహేందర్, వంశీ, పర్శరాములు, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలు పట్టించుకోరా?

**అనంతగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో పారిశుధ్యం పడకేసిందని, గ్రామాభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, కార్యదర్శి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీలో స్ప్రే చేసే పంపు, పల్లె ప్రకృతి వనంలో మోటార్ దొంగతనం జరిగినప్పటికీ ఇంత వరకు వాటి గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పల్లె ప్రకృతి వనానికి సరైన బోర్లు చేయిస్తూ విధులకు సరైన సమయంలో హాజరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్తను వేరు చేయడం లేదని అంతే కాకుండా చెత్తను సరిగా తరలించిన దాఖలాలు లేవని చెబుతున్నారు. పారిశుధ్య కార్మికులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం వలన పారిశుధ్య పనులు పడకేశాయని ఆరోపించారు. గ్రామ కార్యదర్శిపై, గ్రామ సమస్యలపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా చూసీచూడనట్లు వదిలేశారని, మా ఊరికి ఏ అధికారి దిక్కు మొక్కు లేరా అని ప్రశ్నిస్తున్నారు.

# బీజేవైఎం చందుర్తి మండల అధ్యక్షులుగా శ్రీకాంత్

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షులుగా అంబాల శ్రీకాంత్‌ను నియమిస్తూ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు.

# పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో చేరికలు**

**కట్టంగూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**



మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి టిపిసిసి చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి సమక్షంలో మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్‌లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహా ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ చౌగోని సాయిలు, పిట్టంపల్లి, ముత్యాలమ్మగూడెం మాజీ సర్పంచులు చౌగోని ప్రమీల, అమరోజు నర్సింహా, మాజీ ఎంపిటిసి ఎం.డి.అన్వర్‌పాషలతోపాటు కళ్లెం సైదులు, చౌడోజు బాలకృష్ణలతోపాటు దాదాపు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో పిట్టంపల్లి మాజీ సర్పంచ్ గౌర నరసింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కామల శేఖర్, న్యాయవాది మేడి విజయ్‌కుమార్, నర్సింగ్ సంతోష్, పల్సాటి వెంకటరెడ్డి, చీర అరుణ్, సిహెచ్ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోనోకార్పస్ మొక్కలు... ప్రమాదకరమైనా పెంచేస్తున్నారు



*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం, పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరు వైపులా, మధ్యలో కోనోకార్పస్ మొక్కలు విరివిగా నాటారు. అలాగే వెలిమినేడు గ్రామ శివారులోని పలు పరిశ్రమల్లో ఈ మొక్కలను నాటారు. ఈ మొక్కలు చూడడానికి అందంగా ఉండడంతో అందరూ ఇష్టపడతారు. కానీ ఈ మొక్కలు శాస్త్రీయంగా చాలా ప్రమాదకరమైనవని గుర్తించడంతో రాష్ట్ర ప్రభుత్వం వీటిని నాటడం నిషేధించింది. ప్రస్తుతం గ్రామాల్లో, పురపాలిక కేంద్రంలో నాటిన మొక్కల పరిస్థితి మాత్రం ఎటూ తేలకుండా ఉంది. వీటితో జరిగు నష్టాలపై ప్రజలకు అవగాహన లేకపోవడంతో వీటిని ఇంకా పెంచుతున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనాల్లో రహదారుల మధ్య ఎక్కడ చూసినా ఈ మొక్కలే కనిపిస్తున్నాయి. కోనోకార్పస్ మొక్కలు వెదజల్లే పుప్పొడితో వివిధ రకాల శ్వాస సంబంధమైన వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పెరిగే మొక్కలకు వీటి ద్వారా నష్టం కలగవచ్చు. వీటి వేర్లు భూమిలోకి లోతుగా చొచ్చుకునిపోతాయని దీంతో భూగర్భ జలాలను కూడా వినియోగిస్తాయి. దీంతో పక్కనున్న మొక్కలకు నీటి కొరత ఏర్పడవచ్చు. ఇది ఎప్పుడూ పచ్చగా ఉండడంతో పక్కన ఉన్న గడ్డి, కలుపు మొక్కలను ఎదగనీయదు. ఈ మొక్కలు తక్కువ సమయంలో ఎత్తుగా పెరగడంతో పాటు చూడటానికి అందంగా ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. కానీ పక్షేలు గూళ్ల కట్టుకోవడానికి కూడా ఉపయోగపడవు. ఇలాంటి మొక్కలను నాటడం వల్ల ప్రయోజనం లేకపోగా నష్టాలు ఉండడంతో నాటినవి కోనోకార్పస్ మొక్కలను తొలగించి వాటి స్థానంలో వేరే రకమైన మొక్కలను నాటించాల్సిన అవసరం ఉంది.

# గ్రామ సమస్యలు పట్టించుకోరా?

*అనంతగిరి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వసంతాపురం గ్రామంలో కార్యదర్శి నిర్లక్ష్యం కారణంగా గ్రామంలో పారిశుద్యం పడకేసిందని, గ్రామాభివృద్ధి ఆమడ దూరంలో ఆగిపోయిందని గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వారు స్థానికంగా మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రత లోపించిందని, కార్యదర్శి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయితీలో స్ప్రే చేసే పంపు, పల్లె ప్రకృతి వనంలో మోటార్ దొంగతనం జరిగినప్పటికీ ఇంత వరకు వాటి గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. పల్లె ప్రకృతి వనానికి సరైన బోర్డులు ఏర్పాటు చేయలేదని, గేటు కూడా సరిగా లేదన్నారు. కార్యదర్శి, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే లేడని తెలిపారు. రూ. 10 లక్షల ఖర్చుతో రెండు పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారని, వాటికి కనీసం బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. వీటిని సరిగా నిర్వహించనప్పటికీ ఎంబీలు చేసి డబ్బులు డ్రా చేశారని పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజి, దోమల బెడద గురించి ఫిర్యాధు చేసినా కనీస స్పందన లేదని, డిఎస్ఆర్‌ను కూడా వేరే వారితో చేయిస్తూ విధులకు సరైన సమయంలో హాజరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్తను వేరు చేయడం లేదని అంతే కాకుండా చెత్తను సరిగా తరలించిన దాఖలాలు లేవని చెబుతున్నారు. పారిశుద్య కార్మికులతో వ్యక్తిగత పనులు చేయించుకోవడం వలన పారిశుద్య పనులు పడకేశాయని ఆరోపించారు. గ్రామ కార్యదర్శిపై, గ్రామ సమస్యలపై ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాధు చేసినా చూసీచూడనట్లు వదిలేశారని, మా ఊరికి ఏ అధికారి దిక్కు మొక్కు లేరా అని ప్రశ్నిస్తున్నారు.

# రైతులకు భరోసాగా ఉండాలి

**-రైతులను గోస పెట్టవద్దు ..**

**-మందుల సామేల్**





*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*


రైతులను రాజు చేయడమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలను తలపెట్టి రైతు బంధు ఇస్తూ, రైతు రాజ్యమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, సాగు నీరు అందించలేని ప్రాంతాల్లో ఉన్న బిక్కేరు వాగు వంటి ప్రాంతాల్లో ఇసుక తరలిస్తూ భూగర్భ జలాలు అంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం కాదని, స్వార్ధ ప్రయోజనాల కోసం అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ పట్టిస్తూ అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ కాసుల కోసం కక్కుర్తి పడుతున్నారని మాజీ గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మందుల సామేల్ అన్నారు. మండలంలోని కోడమర్తి గ్రామంలో రైతులు తలపెట్టిన రైతు గోస కార్యక్రమంలో పాత్రికేయుల సమావేశంలో సామేల్ మాట్లాడుతూ .. ఎద్దు ఏడ్చిన ఏవుసం రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కువ కాలం ఉండబోదని తరతరాలుగా ఏరును నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులను సామ్రాజ్యవాదపు ప్రైవేటు సంస్థలు ఇసుకను దోపిడి చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని, రైతులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వమే పట్టించుకోవడం లేదని, రైతులు చేస్తున్న వ్యతిరేక దోరణికి మద్దతుగా ఉంటానని రైతులకు భరోసానిచ్చారు. అధికార ప్రభుత్వ పార్టీలో నేను భాగస్వామినేనని, ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు పక్షపాతిగా సంక్షేమ పథకాలను అవలంభిస్తున్న తరుణంలో బిక్కేరు వాగులపై వర్షపు నీటిని నిలువ చేసేందుకు వేలకోట్ల రూపాయలతో చెక్ డ్యాంములు నిర్మిస్తుంటే కనీసం రెండు మూడు కిలోమీటర్ల దూరం లేకుండా ఇసుక ఎత్తడం హైద్రాబాద్ వంటి మహానగరంలో అమ్ముకోవడం పైసలు దండుకోవడం ఏమిటని ప్రశ్నించారు. చిర్రగూడూరు, కోటమర్తి, జానకిరపురం, లక్ష్మీదేవీకాల్వ గ్రామాల్లో ఇసుక వనరులను రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో అనుమతులు పొంది స్వార్ధ ప్రయోజనాల కోసం వ్యాపారం చేయడం తగదని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే దిశగా ప్రయత్నించడం సరికాదని ఆయన హెచ్చరించారు. రైతులు వ్యతిరేకించి అడ్డు కుంటుంటే అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడడం సరికాదని అన్నారు. రైతుల మనోభావాలను దెబ్బతీఏలా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ యంత్రాంగం అనుమతులు ఇవ్వడం సరికాదని, వెంటనే ఇట్టి ఇసుక రవాణా అనుమతులను రద్దు చేసి రైతుల పక్షాన నిలబడాలని, రైతు లేనిదే రాజ్యం లేదని, దేశానికి అన్నం పెట్టే రైతన్న కన్నీరు పెట్టొదని రైతుల పక్షాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక రవాణాను అడ్డుకుంటే జైల్లో పెడతామనే ఆలోచన ఏదైతే ఉందో మొట్టమొదలు నన్నే అడ్డుకుని జైల్లో పెట్టాలని మారుమూల ప్రాంతాల్లో జరుగుతన్న తతంగాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోటమర్తి, చిర్రగూడూరు గ్రామాల రైతులు ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు దిగితే ప్రమాదమే

**బీటీ వేశారు... మట్టి మరిచారు**

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

మండలంలోని వెలిమినేడు – గుండ్రాంపల్లి గ్రామాల మధ్యన జాతీయ రహదారి 65పై ఇటీవల గుత్తేదారు సంస్థ రహదారికి బీటీ పునరుద్ధరణ పనులు చేపట్టారు. జాతీయ రహదారి పాత తారుపై కొత్తగా బీటీ వేశారు. దీంతో గతంలో కన్నా రహదారి ఎత్తు పెరిగింది. భారీ వాహనాలు వచ్చినప్పుడు ద్విచక్రవాహనాలు కిందకు దిగాలంటే ఎత్తు ఉండడంతో అదుపు తప్పి పడే ప్రమాదం ఉంది. దీంతో ద్విచక్రవాహన చోదకులు పక్కకు దిగాలంటే జంకుతున్నారు. వెటనే అధికారులు స్పందించి రహదారి అంచుల వెంట మట్టితో చదును చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.



# పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో చేరికలు**



*కట్టంగూర్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

మండలంలోని పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆపార్టీకి రాజీనామా చేసి టిపిసిసి చీఫ్ ఎ.రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ మేరకు శనివారం హైద్రాబాద్‌లోని రేవంత్‌రెడ్డి సమక్షంలో మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, మాజీ సింగిల్‌విండో చైర్మన్‌లు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, టిపిసిసి డెలిగేట్ సుంకరబోయిన నర్సింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలో చేరినవారికి రేవంత్‌రెడ్డి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ చౌగోని సాయిలు, పిట్టంపల్లి, ముత్యాలమ్మగూడెం మాజీ సర్పంచులు చౌగోని ప్రమీల, అమరోజు నర్సింహ, మాజీ ఎంపిటిసి ఎం.డి.అన్వర్‌పాషలతోపాటు కళ్లెం సైదులు, చౌడోజు బాలకృష్ణలతోపాటు దాదాపు 200మంది కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈకారక్రమంలో పిట్టంపల్లి మాజీ సర్పంచ్ గౌర నరసింహ, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ముక్కామల శేఖర్, న్యాయవాది మేడి విజయ్‌కుమార్, నర్సింగ్ సంతోష్, పల్నాటి వెంకట్‌రెడ్డి, చీర అరుణ్, సిహెచ్ రాజు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
యాదగిరి గుట్ట, యాదాద్రి,
భువనగిరి, భువనగిరి టౌన్,
భువనగిరి రూరల్, భువనగిరి క్రైం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364